ప్రజాశక్తి

బుధవారం 1 మే 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం

తెనాలి సభలో చంద్రబాబు ధ్వజం

సభలో మాట్లాడుతున్న చంద్రబాబు, పక్కన మనోహర్, పెమ్మసాని, ఆలపాటి

ప్రజాశక్తి-తెనాలి

వైసిపిపాలనలో అభివృద్ధి లేదని అరాచకమే రాజ్యం ఏలిందని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ధ్వజమెత్తారు. తెనాలిలో మంగళవారం రాత్రి జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. ఆంద్రా ప్యారిస్ తెనాలి అమరావతిలో భాగమని, అమరావతి రాజధానిగా అభివృద్ధి చెందివుంటే తెనాలి అభివృద్ధి చెంది ఉండేదన్నారు. సిఎం జగన్ అమరావతిని నిర్వీర్యం చేశాడన్నారు. ప్రజా వేదిక కూల్చి విధ్వంసంతో పాలన ప్రారంభించారన్నారు. చరిత్రలో ఇలాంటి దుష్ట సీఎంను ఎప్పుడూ చూడలేదన్నారు. జగన్ లాంటి అహంకారులు రాజకీయాలకు పనికిరారని అన్నారు. రాష్ట్ర విభజనతో అందరూ బాధపడ్డాం. సమైక్యాంధ్ర కోసం పోరాటం చేశాం, కానీ విభజన తప్పలేదు. తెలుగు జాతి కోసం అమరావతి నిర్మాణం చేపడితే జగన్ వచ్చి మొత్తం పాడు చేశాడన్నారు. తాను చేపట్టినపోలవరం ప్రాజెక్టును పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశాడన్నారు. పొత్తు కోసం తన సీటును త్యాగం చేసిన వ్యక్తి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, అతన్ని గుర్తుపెట్టుకుంటా న్యాయం చేస్తా. ఈ త్యాగాలకు పలితాలు కనపడాలంటే భారీ మెజార్టీతో నాదెండ్ల మనోహన్ ర్ని ఎమ్మెల్యేగా, ఎంపీగా పెమ్మసాని చంద్రశేఖర్‌ని గెలిపించాలి. మనోహర్‌కి పడే ప్రతి ఓటు చంద్రశేఖర్‌కి పడాలి, చంద్రశేఖర్‌కి పడే ప్రతి ఓటు మనోహర్‌కి పడాలని పిలుపు నిచ్చారు. తను ఒక్కడే బాగుపడాలి, తానొక్కడే సంపాదించుకోవాలన్న దృక్ఫదం జగన్‌ది అన్నారు. జగన్ సైకో అయితే తెనాలి ఎమ్మెల్యే శివకుమార్ పేదలకిచ్చే సెంటు భూమి పేరిట రూ.80కోట్లు దోచుకున్న ఘనుడు శివకుమార్ అని విమర్శించారు. ఆర్యవైశ్య సామాజిక వర్గంపై దాడి చేయటం, కౌన్సిలర్‌గా పోటీచేసిన టిడిపి అభ్యర్థి ఇంట్లో లిక్కర్ తెచ్చి పెట్టి అతని పైనే కేసులు పెడితే సిసి కెమేరా బహిర్గతం చేసిన విషయం, ఆ సందర్భంగా పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించలేదనా

2 లో

ఇప్పటం ప్రచారంలో మాట్లాడుతున్న వంకాయలపాటి రాణి

ఎర్ర జెండాకు ఓటేసి గెలిపించండి

మంగళగిరి అసెంబ్లీ అభ్యర్థి జొన్నా శివశంకరరావు పిలుపు

వార్తలు 5వ పేజీలో

రూ.8లక్షల మద్యం స్వాధీనం

టమాటాల మాటున అక్రమ రవాణా

2లో

సమస్యాత్మక గ్రామాలను సందర్శించిన పల్నాడు ఎస్‌పి

ప్రజాశక్తి - వినుకొండ

శావల్యాపురం మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన వేల్పూరు, పొట్లూరు, మతుకుమల్లి, కారుమంచి, కొత్తలూరు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పల్నాడు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మంగళవారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా భద్రత ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు తగిన సూచనలు చేశారు. అనంతరం ఆయా గ్రామాల ప్రజలతో ఎస్పీ మాట్లాడారు. గతంలో జరిగిన సంఘటనల వివరాలను ఆయన ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఎన్నికల నియమావళి గురించి వివరించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే పోలీసులకు వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. చట్ట వ్యతిరేక చర్యలకు ప్రజల దూరంగా ఉండాలని వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీతోపాటు ఎస్డిపిఓ వర్మ, వినుకొండ రూరల్ సీఐ సుధాకర్, నరసరావుపేట రూరల్ సిఐ మల్లికార్జునరావు, శావల్యాపురం ఎస్ఐ సిహెచ్ సురేష్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణప్రభు

2న చలమయ్య కాలేజిలో జాబ్‌మేళా

ప్రజాశక్తి-గుంటూరు :స్థానిక సంగడిగుంట లోని గుంటూరు చల మయ్య డిగ్రీ కాలేజిలో ఈనెల 2న మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల కార్యదర్శి కర్పూరపు రామకృష్ణ ప్రభు తెలిపారు. మంగళవారం కళా శాలలో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ ఈ జాబ్‌మే ళాలో ప్రముఖ కంపెనీలైన టెక్ మహీంద్ర, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్నోవ్ సోర్స్-కంపెనీలు పాల్గొంటున్నట్లు తెలిపారు. 2022, 2023, 2024 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులకు సువర్ణ అవకా శమని, ఏకాలేజి విద్యార్థులైనా పాల్గొనవచ్చని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకూ ఈ జాబ్‌మేళా నిర్వహిస్తామన్నారు. సమావేశంలో కమిటీ సభ్యులు సూర్య నారాయణ కళాశాల ప్రిన్సిపాల్ మహంకాళి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పింఛన్ సొమ్ము రూ.4 వేలకు పెంచుతాం

ఎన్నికల ప్రచారంలో గల్లా మాధవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి :టిడిపి అధికారంలోకి వస్తే సామాజిక పింఛన్లు రూ.3 వేల నుంచిరూ.4 వేలకు పెంచుతామని పశ్చిమ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి గళ్ళా మాధవి తెలిపారు. మంగళవారం 21, 24, 37 డివిజన్లలో ఆమె పర్యటించారు. మాధవి మాట్లాడుతూ నవరత్నాల పేరుతో వైసిపి ప్రజలను వివిధ రూపాల్లో మోసం చేసిందన్నారు. సంక్షేమం పేరుతో ప్రజలను దోచేసిన వైసిపి నాయకులకు ప్రజలకు ఎన్నికల్లో బుద్ధి చెబుతారని అన్నారు. టిడిపి హామీ లను ప్రజలను విశ్వసిస్తారని తెలిపారు. సూపర్ సిక్స్ పేరుతో రూపొందించిన పథకాలు ఇప్పుడు పూర్తి స్థాయి మేనిఫెస్టోతో సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో అమలు అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పోపూరి నరేంద్ర, పేరయ్య, చిన్న మస్తాన్ వలి, పానకాల వెంకట మహాలక్ష్మి, గంటా పెద్దఅబ్బాయి, పాల్గొన్నారు. రాష్ట్రంలో తొలి సారిగా రజక సామాజిక తరగతికి చెందిన గల్లా మాధవికి అవకాశం ఇవ్వడంవల్ల తామంతా మాధవి విజయానికి కృషి చేస్తామని రాష్ట్ర రజక వృత్తిదారులసంఘం అధ్యక్షులు చెన్నూరు చెన్నయ్య తెలిపారు.

మహాకవి శ్రీశ్రీకి ఘన నివాళి

ప్రజాశక్తి-గుంటూరు

'సామ్యవాదమే నా గమ్యం, అది నా కవిత్వంలోనూ, జీవితంలోనూ' అని ప్రకటించిన స్వాప్నికుడు, ఇరవయ్యో శతాబ్దపు మహాకవి శ్రీశ్రీ అని వక్తలు పేర్కొన్నారు. 'మంచి పుస్తకం, బుక్ లవర్స్ రీడర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అరండల్‌పేటలోని అవగాహన కార్యాలయంలో మహాకవి శ్రీశ్రీ 114వ జయంతి నిర్వహించారు. మంచి పుస్తకం కోఆర్డినేటర్ కాపు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ మాట్లాడుతూ కష్టజీవికి ఇరువైపులా ఉండే వాడే కవి అంటూ.. కవికి ఉండాల్సిన లక్షణాన్ని గొప్పగా నిర్వచించిన మహాకవి శ్రీశ్రీ అని అన్నారు. వివాదాలెన్ని ఉన్నా ఆయనను మహాకవిగా ఎవరూ కాదనలేరన్నారు. శ్రీశ్రీతో తనకున్న సాన్నిహిత్యం ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. విప్లవ రచయితల సంఘం నాయకులు ఎన్.రుక్మిణి మాట్లాడుతూ ఈనాటికీ అన్ని ఉద్యమాలకూ శ్రీశ్రీ గేయాలే అన్ని ఉద్యమాలకూ స్ఫూర్తి అన్నారు. అనేకులకు, అశాంతులకు, అనాదలు, అభాగ్యులకు ఆయన కవిత్వం ఒక టానిక్ అన్నారు. జీవితంలో ఓడిపోయిన వారికి ఆయన గీతాలే దిక్కు అన్నారు. కార్యక్రమంలో

మాట్లాడుతున్న పాపినేని శివశంకర్

ప్రముఖ కవి రావిరంగారావు, అవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎ.చిష్టీ, అరసం కార్యదర్శి శరత్, విశ్లేషకులు ఎ.అరుణాచారి తదితరులు పాల్గొని నివాళి అర్పించారు.

కోడ్ ఉల్లంఘించిన 102 మంది వాలంటీర్ల తొలగింపు

రిటర్నింగ్ అధికారి లక్ష్మి కుమారి వెల్లడి

అసెంబ్లీ సెగ్మెంట్ బరిలో 14 మంది అభ్యర్థులు - ఓటర్ల సంఖ్య 2,27,135

ప్రజాశక్తి -పొన్నూరు

పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన 102 మంది వలెంటీర్లను తొలగించినట్లు పొన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ రిటర్నింగ్ అధికారి లక్ష్మీ కుమారి తెలిపారు. మంగళవారం సాయంత్రం పొన్నూరు ఆర్ ఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంట్రాక్టు ఉద్యోగులు 6 మంది, రెగ్యులర్ ఉద్యోగులు ఇరువురిని సస్పెండ్ చేశామని, పెదకాకాని ఈవోను బదిలీ చేశామని పేర్కొన్నారు. పొన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్లో వివిధ పార్టీలకు చెందిన 14 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఓటర్లు ప్రశాంతంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు 264 పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు చేశామని చెప్పారు. నియోజకవర్గం పరిధిలోని పొన్నూరు పట్టణంలో 55, మండలంలో 64, చేబ్రోలు మండలంలో 71, పెదకాకాని మండలంలో 74 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని చెప్పారు. అసెంబ్లీ సెగ్మెంట్లో 33 ఏరియాల్లో 52 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు గుర్తించామని ఆమె పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలో 14 మంది వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు బరిలో నిలిచారని తెలిపారు. ఇప్పటివరకు కోడ్ ఉల్లంఘించిన వైసీపీ అభ్యర్థి పై 4 కేసులు, టిడిపి అభ్యర్థి పై 1 కేసు నమోదు చేశారని తెలిపారు. నియోజకవర్గం పరిధిలో 2,150 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. 513 సర్వీస్ ఓటర్లు, 254 ఓటర్లను గుర్తించామని చెప్పారు. 5,6 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ప్రదేశంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె కోరారు. నియోజకవర్గ పరిధిలో పెదకాకాని మండలంలో 31,176 మంది పురుషులు,34,232 మంది స్త్రీలు, థర్డ్ జెండర్ ఇరువురు ఉన్నారని తెలిపారు. మొత్తం 65,410 మంది నమోదు అయ్యారు. చేబ్రోలు మండలంలో పురుషులు 28,860 మంది, స్త్రీలు 30,685 మంది ఉన్నారు. థర్డ్ జెండర్ ముగ్గురు కాగా, మొత్తం ఓటర్లు 59,548 మంది నమోదు చేసుకున్నారు. పొన్నూరు పట్టణం లో 23,930 మంది పురుషులు, స్త్రీలు 26,502 మంది, థర్డ్ జెండర్ ఐదుగురు ఉన్నారు. మొత్తం 50,437 మంది ఓటర్లు నమోదయ్యారు. పొన్నూరు మండలంలో పురుషులు25,042 మంది కాగా స్త్రీలు26,697 మంది, థర్డ్ జెండర్ ఒకరు ఉన్నారు. మొత్తం51,740 మంది ఓటర్ల జాబితాలో నమోదు అయ్యారు. నియోజవర్గంలో మొత్తం పురుష ఓటర్లు 1,09,008 కాగా, స్త్రీలు1,18,116 మంది నమోదు అయ్యారు. థర్డ్ జెండర్11 మంది ఉన్నారు. మొత్తం 2,27,135 ఓటర్లుగా నమోదు అయ్యారు. పురుష ఓటర్ల కన్నా స్త్రీ ఓటర్లు అసెంబ్లీ సెగ్మెంట్లో 9,108 మంది ఓటర్లు అధికంగా ఉన్నారని ఆర్వో లక్ష్మీకుమారి తెలియజేశారు ఈ సమావేశంలో ఏఆర్ఓ సూర్యనారాయణ సింగ్, మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్, ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్ మణికుమార్, సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, ఆర్ఐ రామకృష్ణ పాల్గొన్నారు.

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం

(మొదటిపేజీ తరువాయి)

అని ప్రశ్నించారు. తెనాలి ప్రాంత ప్రజలు తెలివైన వారని విజ్ఞతతో ఆలోచించా లన్నారు.

టిడిపిలో ఉత్సాహం

టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి రాకతో టిడిజి, జనసేన, బిజెపి కూటమిలో జోష్ కనిపించింది. ప్రజాగళం సభలో పాల్గొనేందుకు మంగళవారం సాయంత్రం చంద్రబాబునాయుడు తెనాలి వచ్చారు. సుల్తానాబాద్‌లోని హెలిప్యాడ్ వద్ద ఆయనను మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, టిడిపి జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్, గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ స్వాగతించారు. హెలిప్యాడ్ నుంచి భారీ ర్యాలీ నడుమ ఆయన సభావేదికకు చేరుకున్నారు. వాస్తవానికి ఐదు గంటలకు తెనాలి రావలసి ఉన్నా, గంట ఆలస్యమైంది. దీంతో సభ కూడా ఆలస్యమైంది. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అద్యక్షతన జరిగిన సభలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా నాదెండ్లమనోహర్‌ను, గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను గెలిపించాలని వేదిక ద్వారా చంద్రబాబునాయుడు కోరారు. కూటమి మేనిఫెస్టోను చూపుతూ ప్రతి ఒక్కరూ దానిని చదవాలన్నారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ తాడు బొంగరం లేని వైసిపికి ఓటు వేసి మోసపోవద్దన్నారు. సామాజికి మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాన్ని ముస్లింలు నమ్మొద్దన్నారు. వైసిపి చిల్లర రాజకీయాలు కూటమి గెలుపును ఆపలేవన్నారు. మేనిఫెస్టోలో పొందుపరచిన సంక్షేమాన్ని ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ జగన్ ఒంటరి వాడని, అతని నియంతృత్వమే ఒంటరిని చేసిందన్నారు. కూటమి విజయాన్ని ఎదుర్కొనే సత్తా జగన్‌కు లేదన్నారు. సింహంగా చెప్పుకునే జగన్

పరదాల చాటున, పోలీసుల అండతోనే ప్రజల్లో తరుగుతున్నారని, నిజమైన సింహం చంద్రబాబునాయుడు ప్రజలమధ్యకు వచ్చి ప్రజాదరణ పొందుతున్నారన్నారు. ఏ పార్టీ ఆదరణలేని వైసిపి, కూటమి గెలుపును ఆపుతుందా అని ప్రశ్నించారు. రాష్ట్ర రాజకీయ ముఖచిత్రం నుంచి జగన్ వైదొలగటం ఖాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు అన్నాబత్తుని జయలక్ష్మి, జె.మహేష్, కోగంటి శివశంకరరావు, ఈదర వెంకటపూర్ణచంద్, కౌన్సిలర్లు అడుసుమల్లి వెంకటేశ్వరరావు, బ్రహ్మేశ్వరరావు, దేశు యుగంధర్, పసుపులేటి త్రిమూర్తి, అన్నం పిన్నారావు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.8 లక్షల మద్యం స్వాధీనం

టమాటాల మాటున అక్రమ రవాణా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎన్నికల నిర్వహణలోభాగంగా ప్రత్యేక తనిఖీల్లో అనంతవరప్పాడు వద్ద రూ.8.03 లక్షల అక్రమ మద్యం నిల్వలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఈబి అదనపు ఎస్పి వెంకటేశ్వరరావు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ ఎల్.రంగారెడ్డి తెలిపారు. గుంటూరు టెలికం నగర్‌కు చెందిన పాలెం రామ్మోహనరావు, రాజుపాలెం మండలం కొత్తపాలెంకు చెందిన గాసుల శ్రీను లను అరెస్టు చేసి వారి వద్దనుంచి 6376 బ్రాంది బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. వట్టిచెరకూరుమండలం అనంతవరప్పాడు వద్ద ఒక వాహనంలో పైన టమోటాలు, కింద మద్యం సీసాలతో రవాణా చేస్తుండగా దాడి చేసి పట్టుకున్నట్టు తెలిపారు. ఇతర రాష్ట్రాలకుచెందినమద్యం నిల్వలను రవాణా చేస్తున్నట్టు వచ్చిన సమాచారంతో తనిఖీ చేశామన్నారు. తెలంగాణ నుంచి ఈ మద్యం 133 బాక్సులలో బ్రాందీ సీసాలుఉన్నట్టు గుర్తించారు. ఇంకా ఇద్దరునిందితులుపరారీలో ఉన్నారని తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి తెనాలి : మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ప్రశాంతంగా ముగిసింది. పురపాలక సంఘంలోని కౌన్సిల్ హాలులో చైర్పర్సన్ తాడి బోయిన రాధిక అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో మూడు అంశాలతో కూడిన అజెండాపై చర్చించారు. ఈ సందర్భంగా 15వ వార్డు కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వర రావు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. తన వార్డులో సమస్యలపై గతం నుంచి అధికారులు నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారని, ఫోన్ చేస్తే అధికారుల నుంచి కనీస స్పందన కూడా కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. చైర్ పర్సన్ జోక్యం చేసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అధికార పార్టీకి చెందిన 23వ వార్డ్ కౌన్సిలర్ దుబాయ్ బాబు మాట్లాడుతూ వేసవి తీవ్రత ఎక్కువగా ఉందని, పురపాలక సంఘం ఆధ్వర్యంలో చలివేం ద్రాలు ఏర్పాటు చేసినా అక్కడ తాగునీరు అందించేందుకు సిబ్బంది లేరని, తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. సమావేశంలో కమిషనర్ బి శేషన్న, ఇంజనీరింగ్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, మెప్మా, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అధ్యక్ష స్థానంలో చైర్పర్సన్ రాధిక, అధికారులపై ఆగ్రహిస్తున్న కౌన్సిలర్ కోటేశ్వరరావు

రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి

ప్రజాశక్తి-వినుకొండ

అతివేగంగా వస్తున్న ఆటో, ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో అక్కడి కక్కడే బాలుడు మృతి చెందాడు. ఈ సం ఘటన శావల్యాపురం మండలంలోని కారుమంచి గ్రామ శివారు నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ముంద్రువారిపాలెం ఎస్సీ కాలనీకి చెందిన రోజువారి కూలీలు బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం అడవిపాలెం గ్రామానికి మిరపకాయల కూలి నిమిత్తం వెళ్లి వస్తుండగా, బొందిలిపాలెం ఎస్సీ కాలనీకి చెందిన ముగ్గురు యువకులు పల్సర్ ద్విచక్ర వాహనంపై చికెన్ తెచ్చు కునేందుకు కారుమంచికి వెళ్తున్నారు. వేగంతో వస్తున్న ఇరువాహనాలు నాలుగు రోడ్ల వద్దకు రాగానే అదుపుతప్పి ఢీ కొట్టుకున్నాయి. ఆటో బోల్తా పడి ముంద్రు వారి పాలెం గ్రామానికి చెందిన బాలుడు ధూపాటి ఎలీషా (14) అక్కడే మృతి చెందాడు. ఆటో నడుపుతున్న అమతపూడి మరియబాబు, గుడిపాటి అంజమ్మ తదితరులకు తీవ్ర గాయాలయ్యాయి. ద్విచక్ర వాహనదారుడికి కాలు విరిగింది. క్షతగాత్రులను హుటాహుటిన 108 లో వినుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వినుకొండ రూరల్ సిఐ ఉప్పుటూరి సుధాకర్ రావు, ఎస్ఐ చల్లా సురేష్

సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 95,529
మిర్చి ఎగుమతి	: 88,660
మిర్చి నిల్వ	: 60,263

మిర్చి ధరలు

	రూపాయలలో
334	8,000 - 18,000
నెం.5	9,000 - 15,000
273	9,000 - 12,000
341	9,000 - 16,000
4884	9,000 - 14,000
	నాన్ ఎసి
తేజ	8,000 - 20,000
బడిగి	8,500 -16,000
దేవనూరు డీలక్స్	8,500 -16,000
తాలుకాయలు	5,000 - 11,000

పూరి గుడిసె, వరిగడ్డి వామి అగ్నికి ఆహుతి

ప్రజాశక్తి -బెల్లంకొండ

మండలంలోని చంద్రాజుపాలెం లో భాగం పూరిల్లు పూర్తిగా దగ్ధం కాగా కట్టుబట్టలతో బయటపడ్డారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు గుడిసెకు నిప్పంటించడంతో గుడిసెలో ఉన్న సామాగ్రి,కట్టు బట్టలు పూర్తిగా దగ్ధమయ్యాయని బాధితురాలు తెలిపారు. ఈ ప్రమాదం వలన సుమారు 50 వేల రూపాయలు ఆర్థిక నష్టం జరిగిందని తెలిపారు. పూరిగుడిసె పక్కనే ఉన్న తిరుమల మంగమ్మ వరి గడ్డి వామి కి నిప్పు అంటుకోవడంతో పూర్తిగా దగ్ధమైంది. సుమారు రూ.20 వేల

నష్టం జరిగిందని బాధితురాలు తెలిపారు. సమాచారం తెలుసుకున్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్ తమ నాయకులనతో భాగం సరితకు రూ.25 వేలు, తిరుమల మంగమ్మకు రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

సైబర్ క్రైమ్.. నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఆన్లైన్ బ్యాంకులు ద్వారా రుణాలు ఇప్పిస్తానని అమాయకులను మోసం చేస్తున్న ఘరానా సైబర్ నేరస్తుడు షేక్ అబ్దుల్ బారి ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మూడవ పట్టణ సిఐ రమేష్‌బాబు వివరాలు వెల్లడించారు. ఈజీ మనీ అలవాటు యువ కులను నేరస్తులుగా మారుస్తుందని సిఐ పేర్కొన్నారు. దుగ్గిరాల మండలం ఈమనికి చెందిన షేక్ అబ్దుల్ బారి నరసరావుపేటలో డిగ్రీ పూర్తి చెసాడు. ఈజీ మనీ అలవాటు పడిన అబ్దుల్ ఆన్లైన్ యాప్ లు ద్వారా రుణాలు ఇప్పిస్తానంటూ రుణం మంజూరు అయిన తరువాత తక్కువ లోను వచ్చిందని మరల చేస్తే ఎక్కువ లోను పొందొచ్చని నేరస్తుడు నమ్మబలికి ఫోన్ పే ద్వారా రుణం మొత్తాన్ని తన ఖాతాలోకి మళ్లించు కుంటాడని పోలీసులు తెలిపారు. టాటా కాపిటల్, మనీ వ్యూ లాంటి ఆన్లైన్ బ్యాంకుల్లో రుణం వస్తుందని ఆశతో తెనాలి పాండురంగపేటకు చెందిన ఏడుకొండలను ఇదే తరహాలో మోసం చేసినట్లు పోలీసులు వివరాలు వెల్లడించారు తనకు మంజూరైన ఖాతాలోనుంచి రూ 1.16 లక్షలు ఫోన్ పే ద్వారా తన ఖాతాలోకి వేయించు కుని ఉడాయించినట్లు సిఐ తెలిపారు.

తన బ్యాంక్ ఖాతాలోనుంచి ఈఎంఐ కట్టాలని మెసేజ్ చూసి మోస పోయినట్లుగా గుర్తించిన ఏడుకొండలు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సైబర్ నేరం కింద కేసు నమోదు చేసిన పోలీసులు, నిందితుడిని అదుపులోకి తీసుకుని వివరాలు సేకరిస్తున్నట్లు సిఐ తెలిపారు.

'బ్రాహ్మణపల్లిని మున్సిపాలిటీలో కలుపుతాం'

ప్రజాశక్తి-వినుకొండ

మండలంలోని బ్రాహ్మణ పల్లి గ్రామాన్ని రానున్న రోజుల్లో వినుకొండ మున్సి పాలిటీలో కలుపుతామని విను కొండ అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి బొల్లా బ్రహ్మ నాయుడు హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం బ్రాహ్మణపల్లిలో ప్రచారం నిర్వహించారు. వినుకొండ అన్ని విధాల అభివృ ద్ధి జరగాలంటే మరోసారి తనను గెలిపించాలన్నారు.

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-మాచర్ల : ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్న వైసిపి పార్టీ అసెంబ్లీ అభ్యర్థి పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డిని గెలిపించాలని ఆయన సతీమణి పిన్నెల్లి రమారామక్రిష్ణారెడ్డి ప్రజలను కోరారు. పట్టణంలోని 10వ వార్డులో మంగళవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. ‾తురకా కిషోర్, పోలూరి నరసింహారావు పాల్గొన్నారు.

బోర్డర్ చెక్ పోస్ట్ వద్ద ఆర్ఒ శ్యాంప్రసాద్ తనిఖీ

ప్రజాశక్తి-విజయపురిసౌత్



రానున్న సార్వత్రిక ఎన్ని కల నేపథ్యంలో ఈరోజు ఇంటి గ్రేటెడ్ బోర్డర్ చెక్ పోస్ట్, విజయపురి సౌత్‌ను, 101 మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, ,జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ సందర్శించారు. ప్రతి వాహనాన్ని వీడియో నిఘాలో సరిగ్గా తనిఖీ చేసి, సీజ్‌లను ఇఎస్ఎంఎస్ పోర్టల్‌లో నివేదించాలని సంబంధిత అధి కారులను ఆదేశించారు.వాహనాల రాకపోకలపై పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో జరుగుతున్న సమాచారాన్ని అధికారులకు తెలియజేయాలన్నారు.

రౌడీషీటర్ల పై బైండోవర్ కేసులు

ప్రజాశక్తి - రెంటచింతల

పల్నాడు లోనే రెండు నియోజకవర్గాల్లో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాము ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని ఎన్నికలకు విఘాతం కలిగించే వారిపై నిఘా పెట్టాం, గ్రామాల్లో పర్యటించి ఇరువర్గాలకు కౌన్సిలింగ్ ఇచ్చి ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని గురజాల డిఎస్పి పల్లపురాజు హెచ్చరించారు. విలేకరులతో మంగళవారం ఆయన మాట్లాడుతూ 68 సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచామని నేర చరిత్ర కలిగిన 2995 మందిపై బైండోవర్ కేసులు పెట్టామని అలాగే 704 మంది రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఫ్లాగ్ మార్చ్ నానాబంది నిర్వహిస్తున్నా మన్నారు. గతంలో ఎన్నికలు జరిగినప్పుడు ఏ ఏ గ్రామాల్లో అశాంతి నెలకుందని దానిపై సమగ్ర సమాచారము సేకరించామన్నారు ఇప్పటికే పల్నాడు జిల్లా ఎస్పీ, రేంజ్ ఐజి వివిధ గ్రామాల్లోనే పోలింగ్ బూతులను పరిశీలించారు అన్నారు వెబ్ కాస్టింగ్ కూడా ఏర్పాటు చేశామని ఓటర్లు భయ పడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

BEFORE THE STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION FOR TELANGANA AT HYDERABAD
F.A.I.A.NO OF 2024 IN
F.A. No. 82 OF 2022
AGAINST
IN
C.C. No. 24 of 2019

Between:
Pittala Chinna Narsaiah, S/o. Venkaiah, Age 50 years, Occ: Agriculture, R/o: Kannegundla, H/o. Thodellagudem [V], Dornakal [M], Mahabubabad District.
…Appellant/Complainant
AND
1.M/s. Sri Sai Krishna Seeds & Pesticides, Rep. by its Proprietor, H.No.2-2-83, Gandhi Chowk, Khammam.
2. M/s. Sri Vivek Seeds,Rep. by its authorized Signatory, # 5-93/A, Ponnekallu [V], Tadikonda [M], Guntur District – 522 018, Andhra Pradesh.
3. M/s. Sri Sagar Seeds Co. Rep. by its authorized Signatory, Plot No. 54, Near Suma Residency, C.P.R.I. Medipalli, Uppal, Hyderabad – 500 039.
…Respondents/Opposite Parties

Whereas the Appellant namely Pittala Chinna Narsaiah, have filed the above Appeal case against , M/s. Sri Sai Krishna Seeds & Pesticides, Rep. by its Proprietor &2 Others,

The Hon'ble Court was pleased to order for publication vide order dated 27.03.2024, for Respondent No.2 M/s. Sri Vivek Seeds, Rep. by its authorized Signatory. Therefore, you are hereby directed to appear before the Hon'ble Telangana State Consumer Disputes Redressal Commission, Opp Sridhar function hall, at Khairatabad, Hyderabad. In person or by a pleader on 16.05.2024 at 10.30 A.M, otherwise the above case will be heard and determined on merits and in your absence.

(BY ORDER OF THE HON'BLE COURT)

M/s K R R Associates
K.Rajeshwar Rao
N. Pandarinath Yadav
K.Muralidhar
B. Venkateshwarulu
Advocates
Office # 8-3-222/12/A/9, Beside Madhuranagar, Metro Station, Yousufguda Road,Hyderabad-38.T.S

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE :: BAPATLA
I.P.No. 8/2024.

Between:-
Mada Vara Prasad. .....Petitioner.
and
1. Ikkurthi Venkata Ramesh,
2. Puchakayala Ravi Sekhar,
3. Rajavarapu Venkata Swamy,
4. Union Bank of India (Previously Andhra Bank), Ponnur Branch,
5. RBL Credit Card
6. SBI Credit Card
7. ICICI Credit Cards,
8. ICICI Credit Cards
9. Credit Card .... Respondents

ఈ నెంబరున పిటీషనరు గా బాపట్ల సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో ఐ.పి. 8/2024ను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని పై రెస్పాండెంట్స్‌పై ఐ.పి. నెం. 8/2024 పిటీషను దాఖలు చేసినారు. పైన చూపించిన రెస్పాండెంట్స్ గాక పిటీషనరుకి ఎవరైనా బాకీ ఇచ్చియున్న యెడల ది. 2-5-2024వ తేదీన బాపట్ల సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల శ్రీ కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదాతేది : 2-5-2024

Thumati Ramesh,
Advocate, Ponnuru

ప్రకటన

గుంటూరు టౌన్, ఆర్ అగ్రహారం, కోనేరు రోడ్ గుంటూరు కాపురస్తుడు అడపా కుమార్ తండ్రి కోటేశ్వరరావు వ్రాసి యిచ్చిన పేపరు ప్రకటన

ది.16-08-2023వ తేదిన అడపా కుమార్ అను నేను ఇంటి నుండి కొన్ని దస్తావేజులు తీసుకొని గుంటూరు రిజిష్టరు ఆఫీసుకు వెళ్ళి బ్యాగ్ వెదకగా అందులో **డాక్యుమెంట్ నెం.1400/1979** ఒరిజినల్ కనపడలేదు. అప్పటి నుండి సదరు డాక్యుమెంట్ పలుచోట్ల వెదికిననూ దొరికియుండలేదు. కావున ఈ డాక్యుమెంటు ఎవరికైననూ దొరికిన యెడల ఈ క్రింది అడ్రసుకు తెలుపగలరు, తెచ్చియివ్వగలరు.

అడ్రసు
అడపా కుమార్,
డోర్ నెం.32-6-354,
6వ లైను, వల్లూరివారి తోట,
గుంటూరు, సెల్:9866762114

CHANGE OF NAME

I, No. 2803916N Rank- Hav. Name- RAYALA VENKATA MOHAN RAO have change the name of my wife BELLAMKONDA SRILAKSHMI to RAYALA SRILAKSHMI inclusion of sur name & middle name as per her Aadhar Card & other relevant records vide affidavit sworn before Advocate & Notary Mule Koti Reddy, Rompicherla, Palnadu(Dt),on 29/04/2024 vide affidavit dated 25/04/2024.

క్రిమినల్ కేసుల డిక్లరేషన్

(రిట్ పిటిషన్ (సివిల్) నెం. No.536 of 2011 (Public Interest Foundation & Others & Union Govt. of India & Anr) లో సెప్టెంబర్ 25, 2018 న ఆదరణీయ సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి) అభ్యర్థి పేరు, చిరునామా : **పోలుబోయిన అనీల్ కుమార్**
తండ్రి లేట్. పోలుబోయిన తిరుపాలయ్య,
26-1-1591, బి-బ్లాక్, ఇస్కాన్ సిటీ,
ఇస్కాన్ మందిరం, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్.

రాజకీయ పార్టీ పేరు : **యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ**
ఎన్నిక పేరు : **లోక్‌సభ - 2024**
పార్లమెంటరీ నియోజకవర్గం పేరు : **నరసరావుపేట**

పై తెలిపిన ఎన్నికలో ఒక అభ్యర్థిగా నేను పోలుబోయిన అనీల్ కుమార్, నా నేర చరిత్రకు సంబంధించి ప్రజలకు సమాచారం అందజేసే నిమిత్తం ఈ క్రింది వివరాలు ప్రకటిస్తున్నాను.

	విచారణలో ఉన్న క్రిమినల్ కేసులు			క్రిమినల్ నేరాల్లో శిక్షపడిన నేరాల వివరాలు	
క్రమ సంఖ్య	కోర్టుపేరు	కేసు నంబరు, ప్రస్తుత స్థితి	సంబంధిత చట్టాలు, సెక్షన్‌లు నేరం వివరాలు క్లుప్తంగా	కోర్టు పేరు, తీర్పు ప్రకటించిన తేది	నేరాల వివరాలు, విధించిన శిక్ష
1.	In the court of Hon'ble Special Judge Court for trail of cases relating to elected MPs and MLAs, Vijayawada	CC No. 69/2018, Case Pending	U/s.143, 341, 188 r/w149 IPC (Protesting for special status to Andhra Pradesh)	Not Applicable	Not Applicable

ఇట్లు
పోలుబోయిన అనీల్ కుమార్
నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి
యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ



ప్రజాశక్తి
www.prajasakti.com
గుంటూరు జిల్లా
పల్నాడు జిల్లా

నంబూరు శంకరరావు (వైఎస్ఆర్‌సిపి పార్టీ)

భాష్యం ప్రవీణ్ (తెలుగుదేశం పార్టీ)

పమిడి నాగేశ్వరరావు (కాంగ్రెస్ పార్టీ)

పెదకూరపాడు బరిలో మామా ... అల్లుళ్ల పోటీ

ప్రజాశక్తి పెదకూరపాడు :

పెదకూరపాడు నియోజకవర్గంలో టిడిపి వైసిపి మధ్య ముఖాముఖి పోటీ జరుగుతుంది. వైసీపీ నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, టిడిపి నుంచి భాష్యం ప్రవీణ్ పోటీ పడుతున్నారు. 2019లో నంబూరు శంకరరావు తొలిసారిగా పోటీ చేసి టిడిపి అభ్యర్థి కొమ్మాలపాటి శ్రీధర్ పై గెలుపొందారు. శ్రీధర్ 2009, 2014లో వరుసగా గెలిచారు. 2019లో రాష్ట్రవ్యాప్తంగా టిడిపి వ్యతిరేక పవనాలు పెదకూరపాడును కూడా తాకటంతో శ్రీధర్ ఓడిపోయారు. అప్పటినుంచి టిడిపి ఇన్చార్జిగా శ్రీధర్ కొనసాగారు. చివరి నిమిషములో భాష్యం ప్రవీణ్‌కు టిడిపి టికెట్ కేటాయించారు. తొలిసారి ప్రవీణ్ పోటీ చేస్తున్నాడు. టిడిపి వైసిపి అభ్యర్థులు ఇద్దరు వరుసకు మామ అల్లుళ్లు కావడం విశేషం. ఇరువురిది సొంత గ్రామం పెదపరిమి. ఇరువురు క్రోసూరులోనే మకాం వేశారు. శంకరరావు ఏడాది నుంచి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇండియా వేదిక నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పమిడి నాగేశ్వరరావు బరిలో ఉన్నారు. మరో ఎనిమిది మంది ఇండిపెండెంట్లు నామినేషన్ వేశారు. 1952లో ఈ నియోజకవర్గ పెదకూరపాడు ప్రాంతం మంగళగిరి నియోజక వర్గంలో, అచ్చంపేట ఫిర్కా బెల్లంకొండ నియోజ కవర్గంలో ఉన్నది. అప్పటి మంగళగిరి నియోజక వర్గం నుండి పెదకూరపాడు గ్రామానికి చెందిన దర్శి లక్ష్మయ్య కమ్యూనిస్టు పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1955లో పెదకూర పాడు నియోజకవర్గ ఏర్పడినది. కృషికర్ లోక్ పార్టీ తరపున మునగోడు గ్రామానికి చెందిన గణప రామస్వామి రెడ్డి గెలుపొంది ఏడు సంవత్సరాల పాటు ఎమ్మెల్యేగా కొనసాగారు. రెండు సంవత్సరాలు అప్పటిలో ఎన్నికలు జరగలేదు. వారిని కొనసాగించారు. 1962లో కాంగ్రెస్ తరపున గణప రామస్వామి రెడ్డి, 1967లో కాంగ్రెస్ తరపున గణప రామస్వామి రెడ్డి, 1972లో కాంగ్రెస్ తరపున షేక్ ఫాతి మున్నిసా, 1978లో కాంగ్రెస్ తరపున గణప రామస్వామి రెడ్డి గెలుపొందారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భంతో1983లో అల్లం శెట్టి విశ్వేశ్వరరావు, 1985లో టిడిపి తరపున కాసరనేని సదాశివరావు గెలుపొందారు. 1989 నుండి 2004 వరకు కాంగ్రెస్ తరపున కన్నా లక్ష్మీనారాయణ నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. పలు శాఖలలో మంత్రిగా పనిచేశారు. 2009, 2014 పెదకూరపాడు గ్రామానికి చెందిన కొమ్మాలపాటి శ్రీధర్ తెలుగుదేశం పార్టీ తరపున విజయం సాధించారు. 2019లో వైసీపీ తరపున పెదపరిమి గ్రామానికి చెందిన నంబూరు శంకరరావు ను విజయం వరించింది. ప్రస్తుత ఎన్నికలలో టిడిపి తరపున భాష్యం ప్రవీణ్, వైసీపీ తరపున నంబూరు శంకరరావు పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

వినుకొండలో జోరుగా 'బెట్టింగ్స్'

అభ్యర్థుల గెలుపుపై కోట్లలో పందేలు..? - మెజార్టీ 20 లేదా 40వేలని అంచనాలు

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండ నియోజ కవర్గంలో పొలిటికల్ పందేలు జోరుగా జరుగు తున్నాయి. రాజకీయ నాయకులు నేరుగా రంగంలోకి దిగటంతో పందేలు రసవత్తరంగా మారాయి. నియోజక వర్గంలోని ఇరువురు ప్రధాన పార్టీల అభ్యర్థుల గెలుపు ఓటములపై పందేలు జోరుగా సాగుతున్నాయి. ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి జీవీ ఆంజనేయులు గెలుపు ఖాయమంటూ కొందరు, జీవీకి భారీ మెజార్టీ ఖాయమని మరికొందరు పందేలు కాస్తున్నారని తెలిసింది. ఇక పందేల్లో గెలుపు, ఓటములకే పరిమితం కాకుండా జీవీ ఆంజనేయులు మెజార్టీ 20వేలు దాటుతుందని కొందరు, కాదు మెజార్టీ ఈ సారి 40వేలు దాటుతుందని మరికొందరు జోరుగా పందేలు కాస్తున్నారు. ఇక అధికారపార్టీ అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడుపై కూడా ఆ పార్టీ నాయకులు, అభిమానులు జోరుగా పందేలు కాస్తున్నట్లు తెలుస్తుంది. ఆరు నూరైనా బొల్లానే గెలుస్తాడని కొందరు పందేలు వేస్తుండగా, బొల్లాకి గతం కంటే ఎక్కువ మెజార్టీ వస్తుందని మరికొందరు పందేలు కాస్తున్నట్లు తెలిసింది. ఇక ఇరు పార్టీల అభ్యర్థుల బలాలు, బలహీనతలు, ఆయా ప్రధాన పార్టీల మానిఫెస్టోలపై అంచనాలు వేసుకొని పెద్ద పెద్ద వ్యాపారులు కూడా పందేలు కాస్తున్నారు. మధ్యవర్తుల సమక్షంలో ఇరు వర్గాలు నగదు ఉంచి అగ్రిమెంట్లు వ్రాసుకొని మరీ పందేలు వేస్తున్నారని సమాచారం. ఇక పందేలు తాజాగా జోరందుకున్నాయి. దీంతో సుమారు వినుకొండ నియోజకవర్గం వ్యాప్తంగా సుమారు 500ల కోట్ల రూపాయలకు పైగానే పందేలు జరుగుతున్నా యని సర్వత్రా వినిపిస్తోంది. దీంతో వినుకొండ లో పొలిటికల్ బెట్టింగుల ఏజెంట్లు అధికమైనట్లు తెలుస్తుంది. పెట్టిన డబ్బు అంతా పట్టణంలోని కొందరు ప్రముఖ వ్యాపారుల వద్ద ఉంచినట్లు తెలుస్తుంది. వందల కోట్ల రూపాయలు బెట్టింగుల్లో పెడుతున్నారంటే వినకొండలో నల్లధనం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవాల్సివుంది. కోట్లు విలువచే సే స్థలాలు, పొలాలు, భవనాలు, లిక్విడ్ క్యాష్ బెట్టింగ్లో పెట్టి గెలుపు, ఓటమిల తర్వాత ఆస్తులు స్వాధీనం చేసుకునే విధంగా అగ్రిమెంట్లు రాసుకొని మధ్యలో దగ్గర పెట్టినట్లు సమాచారం. పట్టణంలోని సుమారు ఒక పదిమంది ప్రముఖ వ్యాపారుల వద్దనే వందల కోట్ల బెట్టింగ్ నల్లధనం నిల్వచేసినట్లు తెలుస్తుంది. పందేలు ఇలా సాగుతుంటే రాజకీయ పార్టీల అభ్యర్థులు పెట్టే ఖర్చు ఇక ఏపాటిన ఉంటుందో అర్థం చేసుకోవచ్చుని, అయితే కోట్లాది రూపాయలు పెట్టి రాజకీయ పార్టీల అభ్యర్థులు తాము గెలవాలని చూస్తు న్నారని, అయితే ఆ నగదు మొత్తం నియోజకవర్గ అభివద్ధి కి ఖర్చు చేస్తే రూపురేఖలు మార్చవచ్చని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. ఎన్నికలు వచ్చాయంటే కోట్లు కుమ్మరించే నాయకులు ఎన్నికలు అయిపోయాక స్థానిక సమస్యలు పట్ల పట్టించుకోవటం లేదని, గత 15 ఏళ్లుగా ఇదే తంతు నడుస్తుందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా కాకుండా పదవులపై మోజుతో అడుగులు వేస్తున్న ప్రధాన పార్టీల నాయకులు ఇప్పటికైనా ఓటర్లను డబ్బుతో కొని గెలవాలని చూడకుండా ఆడబ్బులు నియోజకవర్గ అభివద్ధికి ఖర్చు చేసి ప్రజలు మన్ననలు పొందితే బాగుంటుందని నిపుణులు అభిప్రాయపడు తున్నారు. అయితే రాజకీయ పార్టీల నాయకులపై తమకున్న అభిమానంతో పందేలు కాస్తున్న ద్వితీయ శ్రేణి నాయకులు, బడా వ్యాపారులు లెక్క తప్పితే సర్వం కోల్పోయి దివాలా తీయాల్సి వస్తుందని పందేలకు దూరంగా ఉండాలని రాజకీయ పండితులు, పోలీసు అధికారులు హెచ్చరిస్తున్నారు.

అత్యంత సమస్యాత్మకం... పౌరుషాల పోరు గడ్డ మాచర్ల

ప్రజాశక్తి - మాచర్ల



పౌరషాల పోతుగడ్డ మాచర్లలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా రణ రంగాన్ని తలపిస్తాయి. రాష్ట్రంలోనే అత్యంత సమస్యాత్మక ప్రాంతంగా మాచర్లకు పేరుంది. అటువంటి మాచర్ల శాసనసభ నియోజకవర్గానికి ఇప్పటి వరకు 15 సార్లు ఎన్నికలు జరిగాయి. ప్రస్తుతం 16వసారి ఎన్నిక జరుగుతున్న నేపథ్యంలో ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో నియోజకవర్గం నుంచి ఎవరెవరు ఏ పార్టీల నుంచి పోటీ చేశారు. శాసనసభ్యులుగా గెలుపొందిన వారు ఎవరు? అనే వాటిపై స్థానికంగా చర్చ నడుస్తుంది. ఎండాకాలం ఎండలతో పాటు ఎన్నికలు హీటు కూడా రోజురోజుకి పెరుగుతండటంతో గత రాజకీయలు నుంచి ప్రస్తుత రాజకీయాలు వరకు జరిగిన పరిణామాల చర్చా వేదికలుగా గ్రామ రచ్చబండలు, టి స్టాళ్లు మారాయి. 15 సార్లు జరిగిన ఎన్నికల్లో ఆరు సార్లు కాంగ్రెస్ పార్టీ, నాలుగుసార్లు తెలుగుదేశం పార్టీ, మూడు సార్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, ఒక్క మారు ఉభయ కమ్యూనిష్టు పార్టీ, మరొక్కరు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. వరసగా నాలుగుసార్లు గెలిచిన నేతగా ప్రస్తుత ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఉన్నారు.

పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగంతో ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి విడిపోయింది. ఆ సమయంలో నూతనంగా ఏర్పడ్డ మాచర్ల నియోజకవర్గానికి 1955 మొదటి సారి శాసనసభ ఎన్నికలు జరిగాయి. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా మందపాటి నాగిరెడ్డి, ప్రజా పార్టీ తరుపున కురుముల రంగమ్మ పోటీ చేశారు. రంగమ్మపై 2,271 ఓట్ల మెజార్టీతో నాగిరెడ్డి విజయం సాధించి మాచర్ల మొదటి ఎమ్మెల్యేగా పనిచేశారు. నాగిరెడ్డి అంతకు ముందు 1953లో నడికుడి సర్పంచిగా ఎకగ్రీవంగా ఎన్నికైయారు. 1962లో మాచర్ల ఎస్టీ రిజర్వుడు కావడంతో వెల్దుర్తి మండలం శిరిగిరిపాడు పంచాయితీ సభ్యులుగా రెండు మార్లు పనిచేసిన లోయపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు మూఢావత్ కేశవులునాయకులు కాంగ్రెస్ పార్టీ తరుపున, కాంగ్రెస్ పార్టీ నుంచి చీలి సి. రాజగోపాలాచారి ఆధ్వర్యంలో ఏర్పడ్డ స్వతంత్ర పార్టీ నుంచి మాదిగాని దేవదత్తు పోటీ చేశారు. కేశవులునాయకులు 3,156 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 1967లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి వెన్నా లింగారెడ్డి పోటీ చేయగా, మాచర్ల సమితి అధ్యక్షులుగా ఉన్న జూలకంటి నాగిరెడ్డి ఇండిపెండెంట్‌గా పోటీ చేశారు. లింగారెడ్డి 80 ఓట్ల స్వల్ప మోజార్జీతో విజయం సాధించారు. ఇప్పటి వరకు ఇదే అత్యల్ప ఓట్ల విజయం.

1972 ఎన్నికల్లో మరోమారు ఇండిపెండెంట్ అభ్యర్థిగా జాలకంటి నాగిరెడ్డి పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో దిగిన వెన్నా లింగారెడ్డి పై 11,169 ఓట్ల మెజార్టీతో విజయం సాధిం చారు. పులి గుర్తు పై గెలిచిన నాగిరెడ్డి పల్నాటి పులిగా పేరుగాంచారు. 1978లో కాంగ్రెస్ పార్టీ రెండుగా చీలింది. అసలైన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ కాసుబ్రహ్మానం దరెడ్డి చేతికి రాగా, ఇందిరాగాంధీ ఇండియన్ నేషన్ కాంగ్రెన్(ఐ) పార్టీ స్థాపించారు.

మాచర్ల సమితి అధ్యక్షులుగా పనిచేసిన చల్లానారపరెడ్డి కాంగ్రెస్(ఐ) పార్టీ నుండి పోటీ చేసి జనతా పార్టీ నుండి పోటీ చేసిన కర్పూరపు కోటయ్య పై 5,752 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన జూలకంటి నాగిరెడ్డి మూడో స్థానం లో నిలిచారు. 1983లో సినిమాహీరో నందమూరి తారకరామారావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించింది. ఈ ఎన్నికలో తెలుగుదేశం పార్టీ నుండి కొర్రపాటి సుబ్బారావు పోటీ చేసి కాంగ్రెస్‌పార్టీ నుండి పోటీ చేసిన చల్లా నారపరెడ్డి పై 26,166 అత్యధిక ఓట్ల మెజార్టతో విజయం సాధించారు. ఈ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థిగా కర్పూరపు కోటయ్య పోటీ చేసిమూడో స్థానంలో నిలిచారు. దివంగత ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయి మాచర్లలో కోటయ్య తరుపున ప్రచారం చేశారు. 1985లో తెలుగుదేశం పార్టీలో సంక్షోభం ఏర్పడి పార్టీ రెండుగా చీలింది. 1983లో టీడీపీ తరుపున గెలుపొందిన సుబ్బారావు చీలికవర్గం నాదెండ్ల భాస్కర్‌రావు ఆధ్వర్యంలో ఏర్పడ్డ ప్రజాస్వామ్య తెలుగు దేశం పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రామారావు శాసనసభను రద్దు చేసి, 1985లో తిరిగి ఎన్నికలకు వెళ్లారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి నట్టువ కృష్ణ పోటి చేసి, టిడిపి తరుపున పోటి చేసిన వట్టికొండ జయరామయ్యపై 1,704 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 1989 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ నుండి నిమ్మగడ్డ శివరామకృష్ణ ప్రసాద్ పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన నట్టువ కృష్ణ పై 6,474 ఓట్ల మోజార్టీతో విజయం సాధించారు. 1994లో జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ నుండి కుర్రి పున్నారెడ్డి పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన పిన్నెల్లి సుందరరామిరెడ్డిలు పై 6,474 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 1999లో జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం పార్ట నుండి జూలకంటి దుర్గాంబ పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన పిన్నెల్లి లక్ష్మారెడ్డిలు పై 1,951 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు గెలిచిన ఏకైక మహిళ జూల కంటి దుర్గాంబ మాత్రమే. 2004లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి పిన్నెల్లి లక్ష్మారెడ్డి పోటీ చేసి తెలుగుదేశం పార్టీ నుండి పోటి చేసిన జూలకంటి బ్రహ్మరెడ్డి పై 30,666 ఓట్ల అత్యధిక మెజార్టీతో విజయం సాధించారు. ఇప్పటి వరకు ఇదే అత్యధిక మెజార్టీ. 2009లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోటీ చేసి తెలుగు దేశం పార్టీ నుండి పోటీ చేసిన జూలకంటి బ్రహ్మరెడ్డి పై 9,785 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. సినిమా హీరో చిరంజీవి సారథ్యంలోని ప్రజారాజ్యం పార్టీ నుండి పోటీ చేసిన మాగంటి సుధాకర్ యాదవ్ మూడోస్థానంలో నిలిచారు. ముఖ్యమంత్రిగా వున్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణంతో కాంగ్రెస్ పార్టీ చీలిపోయింది. రాజశేఖర్‌రెడ్డి కుమారుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించటంతో రామకృష్ణారెడ్డి వైసీపీలో చేరి, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా అసెంబ్లీ ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా ఓటు వేసి అనర్హత వేటుకు గురైయారు. ఈ నేపథ్యంలో 2012లో జరిగిన ఉప ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోటీ చేసి తెలుగుదేశం పార్టీ నుండి పోటీ చేసిన చిరుమామిళ్ళ మధు బాబు పై 15,476 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2014 జరిగిన సాధారణ ఎన్నికలలో వెఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోటీ చేసి తెలుగుదేశం పార్టీ నుండి పోటీ చేసిన కొమ్మారెడ్డి చలమారెడ్డి పై 3,535 ఓట్ల మెజార్టీతో గెలుపొంది హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా రికార్డు సాధించారు. అప్పటి వరకు ఎవరూ కూడా ఒక్క సారి తప్పా మరో మారు గెలవని మాచర్ల నియోజకవర్గంలో రామకృష్ణారెడ్డి వరసగా మూడు సార్లు గెలిచి రికార్డు నెలకొల్పారు. 2019లో జరిగిన ఎన్నికలలో వైసిపి తరుపున పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోటి చేసి తెలుగుదేశం పార్టీ తరుపున పోటి చేసిన అన్నపరెడ్డి అంజిరెడ్డి పై 21,918 ఓట్ల మెజార్టీతో నాలుగోమారు గెలుపొందారు. ప్రస్తుతం వైసిపి తరుపున మరోమారు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బరిలో నిలవగా, టిడిపి తరుపున జూలకంటి బ్రహ్మానందరెడ్డి పోటి చేస్తున్నారు. పోలింగ్ కొద్దిరోజులే ఉండటంతో ఇరువురు ప్రచారంలో దూసుకుపోతున్నారు. గ్రామాల్లో ఎన్నికల వేడి మరింత పెరిగింది. గెలుపుకోసం ఇద్దరు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇద్దరు మధ్య పోటీ హోరా హోరీగా ఉంటుందని స్థానికులు అంటున్నారు. ఓటర్లు ఎటువైపు మొగ్గుచూపుతారో కొద్దిరోజుల్లో తెలిసిపోనుంది.

ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నుండి మొదటి ఎమ్మెల్యే

మాచర్ల నియోజకవర్గానికి మొదటి ఎమ్మెల్యేగా ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నుండి గెలుపొందారు. కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా మందపాటి నాగిరెడ్డి, ప్రజా పార్టీ తరుపున కురుముల రంగమ్మ పోటీ చేశారు. రంగమ్మపై 2,271 ఓట్ల మెజార్టీతో నాగిరెడ్డి విజయం సాధించి మాచర్ల మొదటి ఎమ్మెల్యేగా పనిచేశారు. నాగిరెడ్డి అంతకు ముందు 1953లో నడికుడి సర్పంచిగా ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు.

1955 నుండి మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు వీరే

మందపాటి నాగిరెడ్డి

మూఢావత్ కేశవులు నాయక్

వెన్నా లింగారెడ్డి

జూలకంటి నాగిరెడ్డి

చల్లా నారపరెడ్డి

కొర్రపాటి సుబ్బారావు

నట్టువ కృష్ణ

నిమ్మగడ్డ శివరామకృష్ణయ్య

కుర్రి పున్నారెడ్డి

జూలకంటి దుర్గాంబ

పిన్నెల్లి లక్ష్మారెడ్డి

పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

ఎర్ర జెండాకు ఓటేసి గెలిపించండి

మంగళగిరి అభ్యర్థి జొన్నా శివశంకరరావు

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

సార్వత్రిక ఎన్నికలలో బిజెపి దాని కూటమి పార్టీలైన తెలుగుదేశం, జనసేన, నిరంకుశ పరిపాలన చేస్తున్న వైసిపి పార్టీలకు వ్యతిరేకంగా ఎర్ర జెండాకు ఓటేసి గెలిపించాలని, మంగళగిరి శాసనసభ సిపిఎం అభ్యర్థి జొన్న శివశంకరరావు అన్నారు. మంగళవారం ఎంటిఎంసి పరిధిలోని ప్రాతూరు, వడ్డేశ్వరం, ఇప్పటం గ్రామాలలో జొన్నా శివశంకరరావు, సిపిఎం రాష్ట్ర నాయకులు వి కృష్ణయ్య, వంకాలయపాటి శివనాగరాణి, నాయకులు ఏపూరి గోపాలరావు తదితరులు ప్రచారం నిర్వహించారు. సిపిఎం, సిపిఐ శ్రేణులు ఇండియా బ్లాక్ వేదిక అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం చేపట్టారు. ముందుగా సిపిఎం కార్యాలయం వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం అభ్యర్థి జొన్న శివశంకరరావు పూలమాల వేసి నివాళు లర్పించారు. ప్రచార కార్యక్రమాన్ని సిపిఎం సీనియర్ నాయకులు పుల్లగూర సుబ్బారావు సిపిఎం అభ్యర్థి జొన్న శివశంకరరావుకు పూలమాలవేసి ప్రారంభించారు. గ్రామంలోని వీధి వీధికి సిపిఎం సిపిఐ శ్రేణులు కరపత్రాలు పంపిణీ చేసీ, సిపిఎం మంగళగిరి నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి జొన్న శివశంకరరావుకు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన, సిపిఐ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ కు కంకి కొడవలి గుర్తు పైన ఓట్లు వేసి గెలిపించాలని ఓట్ల అభ్యర్థించారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రానికి రాజధాని నిర్మాణం చేపట్టేందుకు కేంద్రం నుంచి నిధులు రాబట్టడంలో తెలుగుదేశం పార్టీ, ప్రత్యేక హెూదా సాధిస్తానని చెప్పిన వైసిపి పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. అధికార పార్టీ వైసిపి, ప్రతిపక్ష పార్టీలైన తెలుగుదేశం, జనసేన పార్టీలు రాజధాని నిర్మాణానికి నిధులు, ప్రత్యేక హెూదా ఇవ్వని కేంద్ర బిజెపి నరేంద్ర మోడీ పంచన చేరారని ఆయన విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి పార్టీకి పొత్తు, తొత్తు పార్టీలుగా మారారని ఆయన విమర్శించారు. అదేవిధంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం నిధులు ఇవ్వకుండా,విశాఖ ఉక్కు కర్మాగారం ను ప్రైవేట్ పరం చేస్తున్న బిజెపిని టిడిపి, వైసిపి పార్టీలు బలపరచడం సిగ్గుచేటు అన్నారు. రానున్న ఎన్నికలలో బిజెపి,టిడిపి, జానసేనా, వైసిపి లను ఓడించి, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. సిపిఎం పలనాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ విధానాలనే వైయస్ జగన్ తూచా తప్పకుండా పాటిస్తున్నాడని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఎం గుంటూరు జిల్లా నాయకులు బి ముత్యాలరావు, సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి, సిపిఐ ఏరియా కార్యదర్శి ముసునూరు సుహాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రాతూరు ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న జొన్న శివశంకరరావు

ప్రజా సమస్యలు, స్థానిక సమస్యలు పరిష్కారం కావాలంటే ఎర్రజెండాకే ఓటు వేయాలని, సిపిఎం రాష్ట్ర నాయకురాలు వంకాయలపాటి శివనాగ రాణి అన్నారు. వడ్డేశ్వరం, ఇప్పటం గ్రామాలలో ఇండియా బ్లాక్ కూటమి వామపక్ష అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ సిపిఎం, సిపిఐ శ్రేణులు విస్తత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటం గ్రామంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో వంకాయలపాటి శివనాగ రాణి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో స్థానిక సమస్యలు , ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాల సమస్యలు పరిష్కరించకుండా, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారని ఆమె అన్నారు. ఎర్రజెండా, వామపక్ష అభ్యర్థులను ఓట్లు వేసి గెలిపించాలన్నారు. సిపిఐ మంగళగిరి మండల నాయకులు జాలాది జాన్ బాబు మాట్లాడుతూ దేశానికి ప్రమాదంగా మారిన బిజెపిని వెనక్కి కొట్టేందుకు ఇండియా బ్లాక్ కూటమి వామపక్ష అభ్యర్థులైన గుంటూరు పార్లమెంట్ సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ కు కంకి, కొడవలి గుర్తు పైన, మంగళగిరి శాసనసభ సిపిఎం అభ్యర్థి జొన్న శివశంకరరావు కు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ప్రచార కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి కృష్ణయ్య, మంగళగిరి నియోజకవర్గ శాసనసభ సిపిఎం అభ్యర్థి జొన్న శివశంకరరావు, సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి, సిపిఐ మంగళగిరి ఏరియా కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సిపిఐ తాడేపల్లి మండల ఏరియా కార్యదర్శి ముసునూరు సుహాస్, సిపిఎం గుంటూరు జిల్లా నాయకులు బి ముత్యాలరావు, ఏ రాజ్ కుమార్, సిపిఎం తాడేపల్లి మండల నాయకులు పల్లె కష్ణ, కంచర్ల సాంబశివరావు, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి మంగళగిరి : సిపిఎం, సిపిఐ అభ్యర్థులు జొన్నా, జంగాల విజయాలను కాంక్షిస్తూ మంగళగిరి పట్టణంలోని కుప్పురావ్ కాలనీ, 28 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ప్రజల కోసం నిరంతరం పనిచేసే అభ్యర్థులను ఈ ఎన్నికల్లో గెలిపించుకోవాలని కోరారు. ఈ మేరకు ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు. అసెంబ్లీకి సుత్తి పొడవైన నక్షత్రం, పార్లమెంటుకు కంకి కొడవలి గుర్తులకు ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మంగళగిరి పట్టణ కార్యదర్శి వై కమలాకర్, సిపిఎం సీనియర్ నాయకులు పి బాలకృష్ణ, డి రామారావు, నాయకులు గోలి దుర్గాప్రసాద్, ఎస్ నరసింహారావు, కే ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి రూరల్ : పెద్దవడ్లపూడి గ్రామంలో సిపిఎం పార్టీ అభ్యర్థి జొన్నా శివశంకర్ , సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ పి గెలిపించాలని సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రచార నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, జిల్లా నాయకులు పెద్ద వడ్లపూడి సిపిఎం పార్టీ కార్యదర్శి కోటిలింగం ప్రభాకర్ సిపిఐ నాయకులు జువాది సాంబశివరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి: ఇండియా వేదిక బలపరిచిన మంగళగిరి నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు, గుంటూరు పార్లమెంట్ సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్‌లను గెలిపించాలని తాడేపల్లి, కృష్ణనగర్, రామయ్య కాలనీ, పట్టణంలోని పద్మశాలీబజార్‌లో విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గాదె సుబ్బారెడ్డి, దర్శనపు విజయ్, కోట బాబూరావు, వై.శ్రీనివాసరావు, సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, డి.యేషయ్య, వి.శాస్త్రి, దుర్గారావు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరిలో ప్రచారం

తాడేపల్లిలో ప్రచారం

వైసిపి మేనిఫెస్టోతో అందరికీ మేలు

ఎన్నికల ప్రచారంలో డాక్టర్ గోపిరెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టో ప్రజలందరికీ మేలు చేసేలా ఉందని, అమలు చేయగలిగిన పథకాలనే మేనిఫెస్టోలో పొందుపరిచి నట్లు నరసరావుపేట వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు. పట్టణంలోని 29 వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ మేనిఫెస్టో విడుదల అనంతరం ప్రజలలో వైసిపిపై ప్రజలకు మరింత నమ్మకం పెరిగిందన్నారు. నామినేషన్ కు నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారని ఇదే తమ విజయానికి నాంది అన్నారు. టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్ని హామీలిచ్చినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. నరసరావుపేట టిడిపి అభ్యర్థి డాక్టర్ చదలవాడపై హ్యాట్రిక్ విజయం సాధిస్తానని దీమా వ్యక్తం చేశారు. ఓటమి భయంతో డాక్టర్ చదలవాడ తనపై అనవసర ఆరోపణలు చేస్తూ అభాసు పాలవుతున్నారని విమర్శించారు. టిడిపి నాయకులు తాము గెలిచినట్లు ప్రచారం చేసుకుంటూ అందు బాటులో ఎవరుంటే వారికి కండువాలు వేసి లెక్కలు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పేదలు తమ వెంటే ఉన్నారని, ప్రభు త్వం చేపట్టిన సంక్షేమ పథకాలే తమకు శ్రీరామరక్షగా పేర్కొన్నారు. 5 ఏళ్లలో చెప్పింది చేశామని 2019 మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చామని కాబట్టే ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లి వైసిపిని గెలిపించాలని అడుగుతున్నామన్నారు. వచ్చే 5 ఏళ్లలో మరింత సంక్షేమాన్ని ప్రజలకు అందించేందుకు మేనిఫెస్టో ప్రకటించారన్నారు. నియోజకవర్గంలో స్కిల్ డెవలప్మెంట్ హబ్,జె.ఎన్.టి.యు అధునాతన 200 పడకల ఆసుపత్రి ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేశామన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణ పరిధిలోని శివ సంజీవయ్య నగర్ నుండి 10 కుటుంబాలు, శ్రీనివాస గిరిజన కాలనీ నుండి 25 కుటుంబాలు వైసిపి ఎమ్మెల్యే అబ్యర్ధి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ప్రకాష్ నగర్ లోని వైసిపి కార్యాలయంలో వైసిపిలో చేరారు.

'ఉపాధి హామీ' లోని పెండింగ్ బిల్లులపై వారానికోసారి సమీక్షించాలి

ప్రజాశక్తి-క్రోసూరు : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లోని పెండింగ్ బిల్లులపై వారానికి ఒక సారి ప్రతి మేటు పరిధిలో అధికారులు సమీక్ష చేయాలని కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి టి.హనుమంతరావు కోరారు . మండలంలోని క్రోసూరు పంచాయతీ పరిధిలో మంగళవారం ఉపాధి హామీ పథకం వ్యవసాయ కార్మికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కొంతమంది కార్మికులు గత సంవత్సరం పనిచేసిన తాలూకా ఉపాధి బిల్లులు రాలేదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీల వేతనం రోజుకు రూ.400కు పెంచాలని, పని ప్రదే శాల్లోనే మెడికల్ కిట్లు, పరదాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. నిర్దిష్టంగా కేటాయించిన పనినీ చైతన్యవంతంగా పూర్తి చేసి ప్రభుత్వం నిర్దేశించిన రూ.300 వేతనాన్ని తీసు కోవాలని అన్నారు.పెండింగ్ బిల్లులపై స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్‌ని కలవగా ఒక కుటుంబానికే రెండు,మూడు రకాల ఉపాధి హామీ కార్డులు ఉన్న కొద్దిమందికి మాత్రమే టెక్నికల్ గా ఈ సమస్య ఉందని, ఈసారి ముందుగానే అలాంటి కార్డులును పరిశీలించి చూస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలోని ఉపాధి హామీ పెండింగ్ బిల్లులపై ఎపిఒతో మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు చిల్కా ఏషియ్య పాల్గొన్నారు.

సిడిపిఒ స్వర్ణ కుమారికి సన్మానం

ప్రజాశక్తి-అచ్చంపేట

స్త్రీ,శిశు సంక్షేమ శాఖ పల్నాడు జిల్లా క్రోసూరు ప్రాజెక్ట్ సిడిపిఓగా పి.స్వర్ణకుమారి బుధవారం పదవి విరమణ చేయనున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు అచ్చం పేట సాయిబాబా కళ్యాణ మండపంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. హనుమంతరావు, స్వర్ణ కుమారి దంపతులకు శాలువాలతో, పూలమాలతో అంగన్వాడి టీచర్లు సత్కరించారు. స్వర్ణకుమారి మాట్లాడుతూ తన ఉద్యోగ బాధ్య తలలో ప్రతి ఒక్కరూ తనకు సహకరించారని అన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కాన్ సెంటర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని సత్తెనపల్లి ఆర్డీఓ వి మురళీ కష్ణ. హెచ్చరించారు. సత్తెనపల్లి తహశీల్దార్ కార్యాలయంలో పి సి పి ఎన్ డి టి యాక్ట్ పై ఉప జిల్లా స్థాయి మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్లపై ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని, డేకాయ ఆపరేషన్లు నిర్వ హించాలని ఎవరైనా ఈ చట్టాన్ని ఉల్లంఘిస్తే 102,104 నంబర్లకు ఫోను చేసి తెలియజేయాలనీ విజ్ఞప్తి చేశారు సమా వేశంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బి. గీతాంజలి, డివిజన్ ఇంచార్జి డాక్టర్ ధర్మ సింఘ్ శాస్త్రి పాల్గొన్నారు.

నీటి రీసైకిల్, రియూస్ విధానం పాటించాలి

ప్రజాశక్తి-విజయపురిసౌత్

మాచర్ల మండల పరిధిలోని పశువేముల గ్రామాలో వాటర్ ఎయిడ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్మించిన మురుగు నీటి శుద్ధీకరణ నిర్మాణాన్ని బ్లాక్ కోఆర్డినేటర్ మాడెబోయిన గురు ప్రసాద్, సిఫ్ రవి వర్మ లు పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. గురు ప్రసాద్ మాట్లాడుతూ నీటిని తక్కువ విని యోగించటం, పునర్వినియోగించటం, శుద్ధిచేసి విని యోగించే మూడు పద్ధతుల గురించి వివరించారు..

మే డే జెండా ఆవిష్కరణలకు కలెక్టర అనుమతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేప థ్యంలో మే 1 న కార్మిక దినోత్సవం సందర్భంగా వేడుకల నిర్వహణకు అనుమతి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌ను సిఐ టియు పల్నాడు జిల్లా ప్రధాన కార్య దర్శి ఎస్.ఆంజనేయ నాయక్ కోరారు. మంగళవారం నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను వినతిపత్రం అంద జేశారు. అనంతరం ఆంజనేయనాయక్ మాట్లా డుతూ ర్యాలీలు, బహిరంగ ప్రదర్శ నలు నిర్వహించ వద్దని, జెండా ఆవి ష్కరణలు మాత్రమే చేయాలని కలెక్టర్ సూచించినట్లు చెప్పారు. మేడే వేడుకలను జిల్లా వ్యాప్తంగా నిర్వహిం చాలని పిలుపు నిచ్చారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో శ్రామిక మహిళ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి ఉన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలో బుధవారం నిర్వహించనున్న మే డే వేడుకల్లో కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న సిఐటియు నాయకులు

చేయాలని సిఐటియు మండల కార్యదర్శి తెలగపల్లి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో కోరారు. పిడుగురాళ్ల లోని సున్నంమిల్లు, బట్టిలు, ఆటో వర్కర్స్ ,ముఠా వర్కర్స్ రిక్షా వర్కర్స్,యార్డు ముఠా హమాలీలు, మున్సి పల్ కార్మికులు, అంగన్వాడీ, ఆశ ,మధ్యా హ్నం భోజనం కార్మికులు ఆయా ప్రదే శాల్లో జెండా ఆవిష్కరణలు నిర్వ హించాలని తెలిపారు. ఉదయం పది గంట లకు బ్యాంక్ సెంటర్లో జరిగే బహిరంగ సభలో పాల్గొని కార్యక్రమా లను జయప్రదం చేయాలని కోరారు.

రైతులను నాశనం చేసిన ఎన్డీఎ ప్రభుత్వం

ప్రజాశక్తి..చిలకలూరిపేట

కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం రైతులను నాశనం చేసిందని, 440 చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చిందని పల్నాడు జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు వై.రాధాకృష్ణ విమర్శించారు. మండల పరిధిలోని యడవల్లిలో దళితవాడలో సోమవారం సాయంత్రం ఇండియా వేదిక ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.రాధాకృష్ణ, ఎంపి అభ్యర్థి అలెగ్జాండర్ సుధాకర్‌ను ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలను కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తి వేసేందుకు ప్రణాళిక తయారు చేసిందని విమర్శిచారు. యువతకు ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు కల్పి స్తామని చెప్పి మొండిచెయ్యి చూపిందని అన్నారు. మంత్రి రజని 3 ఎకరాల చొప్పున పట్టాలు ఇప్పిస్తానని చెప్పి రికార్డులు మొత్తం తీసుకొని యడవల్లి దళిత రైతులను మోసం చేశారో అందరికీ స్పష్టంగా తెలుసని అన్నారు. కమ్యూ నిస్టులు ప్రజలు తరపున నాడు పోరాటాలు చేసినప్పుడు ఎం.రాధాకృష్ణ కూడా కలిసి అనేక ఉద్యమాల్లో పాల్గొన్న విషయాన్ని గుర్తు చేశారు. ఆయనకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం ఎమ్మెల్యే

చిలకలూరిపేటలో ఇండియా వేదిక నాయకుల ప్రచారం

అభ్యర్థి రాధాకృష్ణ మాట్లాడుతూ యడవల్లి దళితులకు ఇళ్ల స్థలాల నుంచి ఇళ్లు కట్టించి జీవనో పాధికి 460 ఎకరాల ఏక పట్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే సోమేపల్లి సాంబయ్య ఇప్పించారని, లిఫ్ట్ సౌక ర్యం కల్పించి దానికి విద్యుత్తు ఛార్జీలను ప్రభుత్వం కట్టే విధంగా ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. అటువంటి పరిస్థితుల్లో నుంచి మాయమాటలు చెప్పి ఆ పట్టాలు లాక్కొని వారిని రోడ్డున పడేసింది ఎవరో ఒకసారి గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. అలెగ్జాండర్ సుధాకర్‌కు, తనకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. సిపిఎం పట్టణ కమిటీ కన్వీనర్ పేరుబోయిన వెంకటేశ్వర్లు మాట్లా డుతూ 2013 భూ సేకరణ చట్టం ప్రకారం దళితులకు న్యాయం జరిగే వరకూ తమ పోరాటం ఆగదని అన్నారు.

సామాజిక పెన్షనర్లు ఆందోళన చెందొద్దు

మున్సిపల్ కమిషనర్ సి.రవి చంద్రారెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణ పరిధిలో ఉన్న 11324 మంది పెన్షనర్లలో ఉన్న 2,900 మందివికలాంగులకు, మం చానికే పరిమితమైన వృద్ధులకు, వితంతువులకు సచి వాలయ కార్యదర్శుల ద్వారా ఇంటింటికి పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని నరసరావుపేట పుర పాలక సంఘం కమిషనర్ సి.రవిచంద్రరెడ్డి చెప్పారు. మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ 8, 424 మంది పెన్షన్ దారులకు ఆధార్ కార్డ్ లింకైన బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని, దీనికి సంబంధించి మున్సిపల్ పరిధిలోని వెల్ఫేర్ కార్యదర్శులకు తగు సూచ నలు అందజేసినట్లు చెప్పారు. బుధవారం కార్మిక దినోత్సవ సందర్భంగా బ్యాంకులకు సెలవు అని చెప్పారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలే లక్ష్యం

ప్రజాశక్తి-ఈపూరు

మాట్లాడుతున్న కె. ప్రమోద్ కుమార్ రెడ్డి

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడవేం లక్ష్యంగా చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ (సిజిజిబి) పనిచేస్తుందని చైర్మన్ కె.ప్రమోద్ కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎ.ముప్పాళ్ళలో 268వ నూతన శాఖను మంగళవారం ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. నరసరావుపేట రీజినల్ మేనేజర్ పి.శ్రీని వాస్, బ్రాంచ్ మేనేజర్ ఎం.తారకభాస్కర్ పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి-ఈపూరు

11 కెవి విద్యుత్ ఫీడర్ల మరమ్మత్తుల కారణంగా ఈపూరు,ముప్పాళ్ళ,కొచ్చర్ల, ఊడిజర్ల విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలో నేడు,రేపు విద్యుత్ సరఫరాల్లో అంతరాయం ఉంటుందని మండల విద్యాశాఖ అధికారి గాంధీ బాబు మంగళవారం తెలిపారు. బుధవారం నాడు ఈపూరు, బొగ్గరం, కొచ్చర్ల, ఊడిజర్ల, ముప్పాళ్ళ,చిట్టాపురం గ్రామాల్లో, గురువారం నాడు భద్రపాలెం, అగ్ని గుండాల,ఎర్రకుంట తండా గ్రామాల్లో ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఎఇ తెలిపారు

కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-వినుకొండ

చంద్రబాబు అందించనున్న సూపర్‌సిక్స్ పథకాలకో ప్రతి ఇంట్లో సంక్షేమ వెలుగులు నిండుతాయని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కూటమి వినుకొండ అభ్యర్థి జీవీ ఆంజనేయులు అన్నారు. మంగళవారం నూజెండ్ల మండలం జంగాలపల్లిలో

మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావుతో కలసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ స్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే యువతకు ఉద్యో గాలు వస్తాయని, వినుకొండలో ఉద్యోగ మేళాలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని చెప్పారు. సూపర్ సిక్స్‌లో మహిళలకు మహాశక్తి పేరుతో 4 ప్రధాన హామీలు ఉన్నాయని చెప్పారు. అనంతరం మక్కెన మల్లికార్జునరావు మాట్లాడారు.

ఫొటో,వీడియో గ్రాఫర్ల ఆత్మీయ సమావేశం.

వినుకొండ నియోజకవర్గం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసో సియేషన్ సాధారణ సమావేశం మంగళ వారం వినుకొండలోని బృందావన్ గార్డెన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా శివశక్తి ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జీవి ఆంజనేయులు, మాజీ శాసనసభ్యులు, మక్కెన మల్లికార్జునరావు, జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగ శీను, బిజెపి కన్వీనర్ లెనిన్ హాజ రయ్యారు. జివి ఆంజనేయులు మాట్లా డుతూ టిడిపి అధికారంలోకి వస్తే నియో జకవర్గంలో ఫోటో గ్రాఫర్లకు జీవిత బీమా అవసరమని, ఎన్టీఆర్ నగర్‌లో నిర్మించే గృహాల్లో నిరుపేద ఫోటో గ్రాఫర్లకు ప్రథమ స్థానం కల్పిస్తానని, టిడ్కో ఇళ్లలో కూడా ఫోటోగ్రాఫర్ కోటాలో ఎక్కువ అవకాశం కల్పిస్తానని చెప్పారు. అలీలావతి మాట్లాడుతూ ఫోటో గ్రాఫర్లు ఎదుర్కొంటున్న సమస్యల్ని గుర్తించి వారికి శివశక్తి ఫౌండేషన్ ద్వారా ఆదుకుంటా మని చెప్పారు. మల్లికార్జునరావు మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చాక బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించి ఫోటోగ్రాఫర్లను ఆదుకుంటామన్నారు.

వ్యసాయ మార్కెట్‌లో ప్రచారం

ప్రజాశక్తి - నరసరావుపేట

నరసరావుపేట స్థానిక బాబాపేటలో గల నాగసరపు సుబ్బరాయ గుప్తా హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌లో మంగళవారం డాక్టర్ అరవింద్ బాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వ్యాపా రస్తులు,రైతులు, ముఠా కూలీలు కార్మికులు నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఖచ్చితంగా వారి సమస్యలన్నీ తీరుస్తానని అరవింద్ బాబు వారికి చెప్పారు.

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-విజయపురిసౌత్

అన్నదాతలకు సహాయం పేరిట ఏడాదికి 20వేల రూపాయలు ఎన్డీఏ ప్రభుత్వం సహాయం చేయడం జరుగు తుందని మాచర్ల నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. మంగళవారం వెల్దుర్తి మండల కేంద్రంలోని బ్రహ్మారెడ్డి నివాసంలో వెల్దుర్తి గ్రామ మాజీ సర్పంచ్ కేశిరెడ్డి వెంకటరెడ్డి, కేశిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు పులుసు రామిరెడ్డి వైసీపీని వీడి టిడిపిలో చేరారు వీరితో పాటు గ్రామంలోని బి సి ఎస్ సి వర్గానికి చెందిన సుమారు 50 కుటుంబాల వారు టిడిపిలో చేరారు. వీరందరికీ పార్టీ కం డువా వేసి బ్రహ్మారెడ్డి ఆహ్వానించారు.

ప్రజాశక్తి-బెల్లంకొండ

మండలంలోని పాపాయిపాలెంలో తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ ఎన్నికల నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ చేసిన అరాచకాలు అవినీతి పై విశ్వస నీయత నైతికత లేని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అని మద్యం రేట్లు పెంచి లక్ష కోట్లు దోపిడి చేసి పదిసార్లు కరెంటు చార్జీల బాధతో ప్రజలపై 75 వేల కోట్ల భారం వేశారని విమర్శించారు.

ఎన్నికల ఖర్చును నమోదు చేయాలి

రిటర్నింగ్ అధికారి జి.రాజకుమారి

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న అభ్యర్థులు ప్రతి ఒక్కరూ వారి ఎన్నికల ఖర్చును సంబంధిత రిజిస్టర్ లో నమోదు చేయాలి అని మంగళగిరి నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి మంగళవారం తెలిపారు. నమోదు చేసిన ఖర్చుల రిజిస్టర్, బిల్లులను మే 1 తేదీన, మే 5,10 వ తేదీలలో నమోదు చేసి అభ్యర్థులు ఆయా తేదీలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటలలోపు అభ్యర్థి గానీ, వారి తరపున ఎలక్షన్ ఏజెంట్ ద్వారా గానీ ఎన్నికల ఖర్చుల రిజిస్టర్ ఎన్నికల వ్యయ పరిశీలకులు చే తనిఖీ చేయించుకోవాలని కోరారు.

పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి

ఎఆర్ఒసూర్యనారాయణ సింగ్

ప్రజాశక్తి -పొన్నూరు

ప్రభుత్వం ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలని స్థానిక తహశీల్దార్, ఎఆర్ఒ సూర్య నారాయణ సింగ్ కోరారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశపు హాలులో అసెంబ్లీ అభ్యర్థులకు ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఈనెల 5,6 తేదీలలో ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ను విని యోగించుకునేందుకు పోట్లు చేశామని చెప్పారు. పై తేదీల్లో వీఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాలలో పిఒ, ఏపీఓలకు ఈవీఎం లపై రెండో విడత శిక్షణ తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. హోమ్ ఓటింగ్ విజయవంతం చేసేందుకు పై నియోజకవర్గంలో టీంలను ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్, చేబ్రోలు తహశీల్దార్ రమాదేవి, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ఫణి కుమార్ పాల్గొన్నారు.

మహాకవి శ్రీశ్రీకి ఘన నివాళి

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

వ్యవస్థ మార్పు కోసం తన కలాన్ని ఆయుధం గా చేసుకుని నిప్పులు కురిపించిన మహాకవి శ్రీ శ్రీ అని తెళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు అన్నారు. మంగళవారం పెదనందిపాడు లోని తెళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శ్రీశ్రీ 114 వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీ శ్రీ చిత్ర పటానికి విజ్ఞాన కేంద్రం కమిటీ సభ్యురాలు ఫణిదపు భువనేశ్వరి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమం లో విజ్ఞాన కేంద్రం నిర్వాహణ కమిటీ కో కన్వీనర్ కొత్తా వెంకట శివరావు, కమిటీ సభ్యులు చుక్కా యానాదులు,మర్రి లక్ష్మి, నల్లమోతు భారతి, లయ, సుమతి,లక్ష్మి, ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు.

'దళితుల హక్కులను కాలరాస్తున్న జగన్'

ప్రజాశక్తి-మంగళగిరి

భారత రాజ్యాంగంలో దళితులకు, అణగారిన వారికి కల్పించిన హక్కులను కాలరాస్తున్న జగన్‌కు రానున్న ఎన్నికల్లో చరమగీతం పాడండి మాల మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మల్లెల వెంకటరావు పిలుపు నిచ్చారు. మంగళగిరిలో మంగళ వారం సాయంత్రం జరిగిన మీడియా సమావేశంలో మీడియా సమావేశంలో మల్లెల వెంకటరావు మాట్లా డుతూ ఇటీవల జగన్ విడుదల చేసిన మేనిఫెస్టోలో కనీసం ఒక్క పథకమైన ఎస్సీలకు ప్రకటించలేదని అన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ.72 వేల కోట్ల ను దారి మళ్లించి ద్రోహం చేసిన ముఖ్యమంత్రి జగన్‌కు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ప్రబుద్ధ రిపబ్లికన్ పార్టీ నుండి మంగళగిరి నియోజకవర్గం పోటీ చేస్తున్న గుర్రం రామారావు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ రూ.2.60 లక్షల కోట్లు ఉంటే దళిత విద్యార్థులకు బడ్జెట్లో కేవలం వందల కోట్ల రూపాయలతో విద్యకు అందిస్తున్న పథకాలను కూడా జగన్ రద్దు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ నెల 9న మంగళగిరిలో జరిగే రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సింహగర్జన సభను విజయం విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. సింహగర్జన సభ బ్రోచర్ ను విడుదల చేశారు.

మున్సిపల్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. ఏపీ ఎఫ్ ఆర్ ఎస్ లో పని హెూదా లేకపోవడం వలన తీవ్రంగా నష్టపోతున్నామని ఆ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఈ సమస్యలను

కార్పొరేషన్ కార్యాలయం వద్ద నిరసన చేస్తున్న చిత్రం

పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు ఎస్ ఎస్ చెంగయ్, సిఐటియు నాయకులు వై కమలాకర్, యూనియన్ నాయకులు కే శ్రీనివాసరావు, ఏ ఉమామహేశ్వరరావు, కే వెంకట గోపి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్పొరేషన్ అధికారులకు వినతిపత్రం అందజేశారు.

విద్యా బోధనలో నూతన ఒరవడిని పెంపొందించుకోవాలి

ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

నేటి ఆధునిక సమాజంలో విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడేలా .ఉపాధ్యాయులు తమ నైపుణ్యతను విద్యా బోధనలో నూతన వరవడిని .పెంపొందించుకోవాలి అని ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు అన్నారు.మంగళవారం పెదనందిపాడు లైన్స్ మాంటి సోరి సీబీఎస్ ఈ పాఠశాలలో ఉపాధ్యాయులకు ఏర్పాటుచేసిన ప్రత్యేక శిక్షణ తరగతులు కార్యక్రమంలో వారు మాట్లాడారు. మారినటువంటి 10వ తరగతి నూతన సిబిఎస్ ఈ. పాఠ్య పుస్తకాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు అనుసరించాల్సిన బోధనా విధానాలపై. ఎం ఎల్ సి లక్ష్మణరావు బందంలోని ఉపాధ్యాయులు శ్రీనివాస్ .వెంకట్ .కుసుమ కుమార్ .లు సోషల్ స్టడీస్.

ఉపాధ్యాయులతో కె ఎస్ లక్ష్మణరావు

ఇంగ్లీష్, ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సబ్జెక్టులలో ఉపాధ్యాయులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఈ శిక్షణా తరగతులలో వివరించారు. కార్యక్రమంలో పాఠశాల పాలకవర్గం దాసరి శేషగిరిరావు అరవపల్లి కృష్ణ . ముద్దన నగరాజకుమారి. ముద్దన రాఘవయ్య . పాఠశాల ప్రిన్సిపల్ కిరణ్ జోష్. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించండి

ప్రజాశక్తి-తాడికొండ

దేశంలో ఎన్డీఏను ఓడించి ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. వి. వి ప్రసాద్ కోరారు. తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామ సిపిఐ కార్యాలయంలో తాడికొండ ,పెదకూరపాడు నియోజకవర్గాల ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ముప్పాళ్ళ ,ప్రసాద్ మాట్లాడారు. మోడీ పాలనలో కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేయడమే సరిపోయిందని మండి పడ్డారు. 2014 ముందు గ్యాస్, డీజిల్ ,పెట్రోల్ ధరలు సామాన్య మానవునికి అందుబాటులో ఉన్నాయని ,నేడు ఆ పరిస్థితి లేకుండా పోయిందని దుయ్యపట్టారు. ఇండియా వేదిక అభ్యర్థిగా గుంటూరు పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న జంగాల అజయ్ కుమార్ ,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మంచాల సుశీల్ రాజాను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. .కార్యక్రమంలో సిపిఐ తాడికొండ ముప్పాల శివశంకరరావు, బి.రామకృష్ణ, రామినేని రామారావు, సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్ భాస్కరరావు, కె.శ్రీనివాసరావు, జి.సత్యానందం, ఆర్.నరసింహారావు,కె. భారతి పాల్గొన్నారు

వైసిపి విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని 2, 9, 13 వార్డుల్లో వైసిపి నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. పట్టణం లోని రెండో వార్డు బైపాస్ రోడ్డు పూజిత వాటర్ ప్లాంట్ ప్రాంతంలో ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వేముల శివయ్య, దుర్గగుడి, ప్రత్యేక ఆహ్వానిత కమిటీ సభ్యులు జక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు కళ్లం రాజశేఖరరెడ్డి, గరుగు రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. డోలాస్ నగర్‌లో ఎనుముల అరుణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మాచర్ల కుమార్ (అబ్బు), పట్టణ యువజన విభాగ ప్రధాన కార్యదర్శి పెరవలి నాజర్, అత్యాల దేవరాజు పాల్గొన్నారు. నులకపేటలో ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మహ్మద్ గోరేబాబు, సుభాని, మస్తాన్, షఫీ రవణబాబు పాల్గొన్నారు.

వైసిపికి డిప్యూటీమేయర్ సజీలా గుడ్‌బై

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు డిప్యూటీ మేయర్ షేక్ సజీలా, ఆమె తండ్రి షేక్ షౌకత్ వైసిపి నుంచి తప్పుకున్నారు. ఎన్నికల్లో టిక్కెట్ రాకపోవడంతోవీరిద్దరు వైసిపిని వీడి టిడిపిలో చేరాలని నిర్ణయం తీసుకున్నారు. మంగళవారం టిడిపి లోక్‌సభ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌ను కలిశారు. టిడిపిలో చేరేందుకు సుముఖత వ్యక్తం చేశారు. బుధవారం ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు గుంటూరు రానున్న నేపథ్యంలో ఆయన సమక్షంలో టిడిపిలో చేరుతున్నట్టు సజీలా తెలిపారు. ఈమేరకు చంద్రశేఖర్‌తో సజీలా, షౌకత్ చర్చలుజరిపారు. టిడిపి తూర్పు నియోజకవర్గం అభ్యర్థి నశీర్ అహ్మద్ పాల్గొన్నారు.

అంబటి మురళీకృష్ణ పర్యటన

ప్రజాశక్తి -పొన్నూరు

గ్రామ సీమల పురోభివద్ధికి తన వంతు కృషి చేస్తానని పొన్నూరు వైసిపి అసెంబ్లీ అభ్యర్థి అంబటి మురళీకష్ణ భరోసా ఇచ్చారు.. పొన్నూరు మండలం లోని కట్టెంపూడి, తాళ్లపాలెం, ఆలూరు, కొండముది, జడవల్లి, వడ్డే ముక్కల గ్రామాల్లో మంగళవారం వెంబడి మురళీకష్ణ సుడిగాలి పర్యటన చేసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఆకుల వెంకటేశ్వరరావు, భవనం వంశీ రెడ్డి, బోయిన శివ శంకర పద్మారావు, బోయిన శివ నాగరాజు పాల్గొన్నారు.

టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-తాడేపల్లి

మంగళగిరి టిడిపి అభ్యర్థి నారా లోకేష్, గుంటూరు పార్లమెఉంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ విజయాన్ని కాంక్షిస్తూ ఎంటిఎంసీ పరిధిలోని తాడేపల్లి ఎన్టీఆర్ కట్టమీద మంగళవారం సాయంత్రం టిడిపి, జనసేన నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మేకా శ్రీధర్‌రెడ్డి, శిరీష రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బండి సాంబిరెడ్డి, సుధాకర్, సీమోను, కొమ్మినేని శిరీష తదితరులు పాల్గొన్నారు. ఉండ వల్లి సెంటర్లో మంగళవారం సాయంత్రం తెలుగు యువత గుంటూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు జంగాల వెంకటేష్ ఆధ్వర్యంలో 'మళ్లీ చంద్రబాబు' అనే కార్యక్రమ నిర్వహించారు.

5 శాతం రాయితీతో రూ1.20 కోట్లు ఆస్తి పన్ను వసూలు

మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి -పొన్నూరు

పురపాలక సంఘం పరిధిలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి 4.74 కోట్ల రూపాయలు ఆస్తి పన్ను వసూలు చేయాల్సి ఉందని పొన్నూరు పురపాలక సంఘం రెవెన్యూ ఆఫీసర్ తోట వెంకటేశ్వరరావు మంగళవారం విలేకరులకు తెలిపారు. ఏప్రిల్ 1 తేదీ నుండి 30వ తేదీ వరకు ప్రభుత్వం అసెస్మెంట్ దారులకు ఐదు శాతం ఆస్తి పన్నులో రాయితీ కల్పించిందని ఆయన తెలిపారు. 30వ తేదీ నాటికి 1 కోటి 20 లక్షల రూపాయలు వసూలు చేసినట్లు చెప్పారు. అలాగే కోటి రూపాయలు నీటి పన్ను చెల్లించాల్సి ఉండగా ఇప్పటివరకు పది లక్షల రూపాయలు వసూలు చేశామని తెలిపారు. ఖాళీ స్థలాల పన్ను కింద 99 లక్షలు వసూలు చేయాల్సి ఉండగా రూ 20 లక్షలు అయినట్లు చెప్పారు. ఆస్తి పన్ను సకాలంలో చెల్లించి పురపాలక సంఘం అబివృద్ధికి సహకరించిన అసెస్మెంట్ దారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆస్తిపన్నుదారులు ఏప్రిల్ 1, 2024 నుండి మార్చి,31,2025 ఆర్థిక సంవత్సరం నుండి ఆస్తి పన్ను రెండు శాతం వడ్డీతో చెల్లించాలని ఆర్వో తెలిపారు.

విద్యార్థులతో కోచ్ ప్రసాదరావు

క్రీడలతో మానసిక శారీరక ఉత్తేజం

ప్రజాశక్తి-తెనాలి

క్రీడలు మానసిక ఒత్తిడిని దూరం చేసి, ఉత్తేజాన్ని పెంపొందిస్తాయని ఇండియన్ వాలీబాల్ మాజీ చీఫ్ కోచ్ బీ.వి.ప్రసాదరావు అన్నారు. వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో నంబూరులో మంగళవారం నిర్వహించిన క్రీడా దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంతర్ కళాశాల నందు నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలకు అయన బహుమతులు, ప్రశంసా పత్రాలను అందించారు. కళాశాల నుండి జె.ఎన్.టి.యూ. కాకినాడ స్పోర్ట్స్ టోర్నమెంట్ కు ఎంపికైన జట్లను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి.వి.ప్రసాదరావు మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక, శారీరక ధఢత్వం ఏర్పడుతుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వై. మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ క్రీడలు చదువులో భాగమని క్రీడలను విద్యార్థులకు తప్పనిసరి అని తెలిపారు. క్రీడలలో విజేతలుగా నిలచిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ డాక్టర్ కె. గిరిబాబు, డీన్ డాక్టర్ సత్యన్నారాయణ, అడ్మిన్ డీన్ డాక్టర్ ఎన్. కుమార స్వామి, ఫిజికల్ డైరెక్టర్స్ డాక్టర్ ఎన్. అరుణ్ కుమార్, డాక్టర్ ఎమ్.గిరిధర్ పాల్గొన్నారు.

రోబోటిక్ పోటీల విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక బోస్ రోడ్ లోని నెహ్రూ నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఇటీవల నిర్వహించిన రోబోటిక్ పోటీలలో విజేతలకు మంగళవారం బహుమతి ప్రదానోత్సవం జరిగింది. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ దాసరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో సజనాత్మకతను పెంపొందించేందుకు, వారిలో మేధస్సుకు పదును పెట్టేందుకు ఇలాంటి పోటీలు ఉపయోగపడతాయన్నారు.

అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి తొలగింపు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ ఉద్యోగులు, ఆప్కాస్ ఉద్యోగులు ఎవరైనా రాజకీయ పార్టీల ప్రచారాల్లో పాల్గొన్నా, ప్రచారం చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి స్పష్టం చేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని, ఏటుకూరులో టిడిపి సమన్వయకర్త ఏర్పాటు చేసిన రాజకీయ కార్యక్రమంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా బొకేలు ఇచ్చి, ఫోటోలు దిగిన నగరపాలక సంస్థ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి ఆళ్ళ అమరేశ్వరరావుని విధుల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల నిబంధనల మేరకు ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ సంస్థల్లో విధులు నిర్వహించే అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు ఏవిధమైన రాజకీయ పార్టీల సభల్లోనూ, ప్రచార కార్యక్రమాల్లోనూ పాల్గొనకూడదన్నారు. ఇటీవల ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఏటుకూరులో టిడిపి సమన్వయకర్త ఏర్పాటు చేసిన రాజకీయ కార్యక్రమంలో రాజకీయ నాయకులకు బొకేలు ఇచ్చి, ఫోటోలు దిగిన జిఎంసి 192వ వార్డు సచివాలయం అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి ఆళ్ళ అమరేశ్వరరావుని విధుల నుండి తొలగించామన్నారు.

ప్రచారం చేస్తున్న అభ్యర్థి, నాయకులు

కూరగాయల మార్కెట్‌లో జంగాల ప్రచారం

ప్రజాశక్తి-గుంటూరు

ఇండియా కూటమి తరపున కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, ఆమ్ ఆద్మీ పార్టీలు బలపరిచిన గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్ మంగళవారం గుంటూరులోని పి.వి.కె నాయుడు కూరగాయల మార్కెట్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్‌కు కంకి కొడవలి గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేడా హనుమంతరావు, ఆకిటి అరుణ్ కుమార్, సిపిఐ నగర సమితి సభ్యులు జంగాల చైతన్య , కొల్లి రంగారెడ్డి పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే టిడిపి అడ్డగోలు హామీలు

ఎన్నికల ప్రచారంలో మంత్రి రజని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

టిడిపి అధినేత చంద్రబాబు ఓటమి భయంతోనే నోటికి వచ్చినట్లుగా అడ్డగోలు హామీలిస్తున్నారని, వాటిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు 19వ డివిజన్‌లో మంగళవారం మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిన్నటి దాకా జగనన్న సంక్షేమం చేస్తుంటే ప్రజలను సోమరిపోతులను చేస్తున్నాడని, రాష్ట్రం శ్రీలంక అయిపోతుందని చెప్పిన ఈ పెద్దమనిషి, ఇప్పుడు అంతకు మించి సంక్షేమం చేస్తాననడం విడ్డూరంగా ఉందని, ప్రజలు చంద్రబాబు హామీలను నమ్మే పరిస్థితిలో లేరని వివరించారు. సిఎం జగన్ అమలు చేయగలిగిన హామీలను మాత్రమే ఇస్తారన్నారు. చంద్రబాబు 2014లో ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారని, ఇప్పుడు ఇచ్చే హామీల పరిస్థితి కూడా అంతే అవుతుందన్నారు. చంద్రబాబు తాను సంపద సష్టిస్తానంటూ కల్లబొల్లి కబుర్లు చెబుతున్నాడని, అవన్నీ వట్టి కబుర్లేనని వెల్లడించారు. ఆయన ముఖ్యమంత్రిగా పనిచేసిన 14 ఏళ్లు కూడా రాష్ట్రం లోటు బడ్జెట్‌లోనే ఉందని, ఇందుకు ప్రభుత్వ రికార్డులే సాక్ష్యమని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మద్దాలి గిరి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని చెప్పారు. తొలుత మంత్రి నల్లచెరువు జీరో లైను నుంచి 13వ లైను వరకు పర్యటించారు. డివిజన్ ఇన్‌చార్జి చిరంజీవి, వైఎస్సార్ సీపీ నాయకులు శ్యామల కిషోర్‌రెడ్డి, సుబ్బారావు, తోట నరసింహారావు పాల్గొన్నారు.

జనసేన నేత నేరెళ్ల మద్దతు

జనసేన పార్టీ గుంటూరు పట్టణ అధ్యక్షుడు నేరెళ్ల సురేష్ విడదల రజినిని కలిశారు. వచ్చే ఎన్నికల్లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో మంత్రి విడదల రజినితోపాటు పార్లమెంటు అభ్యర్థి కిలారి రోశయ్య, తూర్పు నియోజకవర్గ అభ్యర్థి నూరి ఫాతిమా గెలుపు కోసం పనిచేస్తామని సురేష్ చెప్పారు. వందలాది మంది జనసేన కార్యకర్తలతో కలిసి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరుతున్నామని ప్రకటించారు. తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామన్నారు. ఆయనతోపాటు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు గులాం రసూల్, బూసిరెడ్డి మల్లీశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.

కలెక్టరేట్‌లో అదనపు ఈవిఎంల కేటాయింపు ప్రక్రియ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంకు అదనంగా అవసరమైన ఈవీఎంల బ్యాలెట్ యూనిట్ల కేటాయింపునకు ఈవీఎం మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా సప్లిమెంటరీ మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి యం.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గంకు 30 మంది అభ్యర్థులు, గుంటూరు పశ్చిమ అసెంబ్లీకి 28 మంది, మంగళగిరి అసెంబ్లీకి 40 మంది అభ్యర్థులు పోటీలో ఉండటం వలన ఇక్కడ అదనంగా ఈవీఎం బ్యాలెట్ యూనిట్లు కేటాయించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం జిల్లాలోని ఈవీఎం గౌడన్‌లో 684 మాత్రమే బ్యాలెట్ యూనిట్లు ఉండటంతో వీటిలో గుంటూరు పశ్చిమ శాసన సభ నియోజకవర్గంలోని 282 పోలింగ్ బూత్‌లకు రిజర్వుతో కలిపి అవసరమైన 349 బ్యాలెట్ యూనిట్లను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించటం జరుగుతుందన్నారు. గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గానికి, మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి అవసరమైన బ్యాలెట్ యూనిట్లను పల్నాడు, బాపట్ల, ఏలూరు జిల్లాలో రిజర్వులో ఉన్న బ్యాలెట్ యూనిట్లను రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లాకు

ర్యాండమైజేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్

కేటాయించిందన్నారు. ఆ బ్యాలెట్ యూనిట్లు మంగళవారం రాత్రికి జిల్లాకు చేరుకుంటాయని, వీటికి బుధవారం బీఈఎల్ నుంచి వచ్చిన ఇంజినీర్ల ఆధ్వర్వలో ఫస్ట్ లెవల్ చెకింగ్ నిర్వహించి, ర్యాండమైజేషన్ చేసి గుంటూరు పార్లమెంట్ నియోకవర్గం, మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంకు పంపటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ పెద్ది రోజా, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కె. రాజ్యలక్ష్మి, ఈవీఎం నోడల్ అధికారి వేణుగోపాల్, ఐటీ నోడల్ అధికారి రఘు వివిధ పార్టీల అభ్యర్థులు, నాయకులు పాల్గొన్నారు.

గోల్డెన్‌హబ్ గా మంగళగిరి : నారాబ్రాహ్మణి

ప్రజాశక్తి మంగళగిరి, దుగ్గిరాల

చంద్రబాబు పాలనలో మంగళగిరిలో వ్యాపారాలు బాగా సాగాయని, గడిచిన ఐదేళ్లుగా వ్యాపారాలు లేక ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చేనేత వ్యాపారులు, స్వర్ణకారులు నారా బ్రాహ్మణి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బ్రాహ్మణి దుగ్గిరాల, మంగళగిరిలో పర్యటించారు. దుగ్గిరాలలో కార్మికులతో మాట్లాడారు. మంగళగిరిలోని పలు కాలనీల్లో మంగళవారం పర్యటించారు. షరీఫ్ బజార్ లో బంగారు షాపులు, ఆభరణాల తయారీ యూనిట్ ను పరిశీలించారు. ఓ జ్యువలరీ షాపులో స్వయంగా జుమ్కీలు కొనుగోలు చేశారు. లోకేష్ ని గెలిపించడం ద్వారా మంగళగిరిని గోల్డెన్ హబ్‌గా తయారుచేసుకుందామని వ్యాపారులకు విజ్ఞప్తి చేశారు. మంగళగిరిలో పలు షాపుల్లో చేనేత వస్త్రాలను స్వయంగా పరిశీలించారు. అనంతరం మంగళగిరి పట్టు చీరలను కొనుగోలు చేశారు. ఎన్నికల తర్వాత లోకేష్ తో కలిసి మంగళగిరిలో పర్యటిస్తానని చెప్పారు. అనంతరం పచ్చళ్ల తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. చెరకు రసం అమ్మే మహిళతో మాట్లాడారు. చెరకు రసం తాగారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు గాజుల శ్రీనివాసరావు, టి జానకి దేవి, ఆకుల జయ సత్య తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరిలో బంగారు నగల దుకాణంలో మాట్లాడుతున్న నారా బ్రాహ్మిణి

అభ్యర్థులు ఎన్నికల నియమావళి పాటించాలి

ప్రజాశక్తి-గుంటూరు

అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలని జిఎంసి అదనపు కమిషనర్, రిటర్నింగ్ అధికారి కె.రాజ్యలక్ష్మి తెలిపారు. మంగళవారం గుంటూ రు పశ్చిమ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులతో జిఎంసిలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నామినేషన్ల ఉపసంహరణ తర్వాత 28 మంది పోటీలో ఉన్నారని, వీరందరు ఎన్నికల నియమావళిని పాటించాలన్నారు. ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణకు ఎలక్షన్ కమిషన్ 21 టీంలను ఏర్పాటు చేశామని, ప్రచారంలో అభ్యర్థుల ప్రతి కదలికను పర్యవేక్షించటం జరుగుతుందన్నారు. కావున అభ్యర్థులు ఎక్కడా నియమావళిని ఉల్లంఘించకూడదన్నారు. అభ్యర్థులు తమ ప్రచార ఖర్చులను ఎన్నికల కమిషన్ అందించిన పుస్తకాల్లో క్రమపద్ధతిలో నమోదు చేయాలన్నారు. హోం ఓటింగ్ తేదీలను త్వరలోనే అభ్యర్థులకు తెలియచేస్తామని, అభ్యర్థులు గానీ, ఏజంట్లు గానీ హోం ఓటింగ్ ప్రక్రియలో పాల్గొని నిబంధనల మేరకు పరిశీలించవచ్చన్నారు. ఆ సమయంలో హోం ఓటింగ్ ప్రాంతంలో ఓటర్లను ప్రభావితం, ప్రచారం చేయకూడదని స్పష్టం చేశారు. గతం కంటే ఓటింగ్ శాతం పెంచటానికి అభ్యర్థులు ప్రజల్లో చైతన్యం తేవాలని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలన్నారు. సమావేశంలో ఏఆర్ఓ సి.హెచ్ శ్రీనివాసరావు, సూపరింటెంట్ పద్మ, పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఒ రాజ్యాలక్ష్మి

టిడిపి మేనిఫెస్టోను ప్రజలు నమ్మరు : ముస్తాఫా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సిఎం జగన్ గత ఐదేళ్లుగా అమలు చేస్తున్న సంక్షేమపథకాలే తమ పార్టీ అభ్యర్థుల విజయానికి దోహదం చేస్తాయని ఎమ్మెల్యే మహ్మద్ ముస్తాఫా తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని మంగళవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ వైసిపి గెలుపు ఖాయం అయిందని అందువల్లే టిడిపి, జనసేన నుంచి భారీగా చేరికలు ప్రారంభం అయ్యాయని తెలిపారు. ఆచరణ సాధ్యమైన పథకాలతోనే వైసిపి మేనిఫెస్టోను విడుదల చేసిందన్నారు. టిడిపి మేనిఫోస్టోను ప్రజలునమ్మరని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని 1,8,50 డివిజన్లలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్లు కామిరెడ్డి రంగారెడ్డి, ఇర్రి ధనలక్ష్మి సాయి, డైమండ్ బాబు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వైసిపి నాయకులతో కలసి 1వార్డు రజకులు కాలనీ, అయ్యప్ప నగర్, 8వ వార్డు క్రిస్టియన్ పేట 50 వార్డు శారదా కాలనీల్లో

ఎన్నికల ప్రచారంలో ముస్తాఫా

విస్తతంగా ప్రచారం చేపట్టారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలపరిష్కారం కోసం కృషి చేసినట్టు తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం ప్రజలు ఎమ్మెల్యే అభ్యర్థి ఆయిన నూరిఫాతిమా, ఎంపి అభ్యర్థి కిలారి రోశయ్యను గెలిపించాలని కోరారు. మంగళవారం 13వ వార్డు సంగడి గుంట వడ్డెర గూడెంకి చెందిన వైసిపి నాయకులు చింతల భానుప్రసాద్ ఆధ్వర్యంలో టిడిపి, జనసేన నాయకులు 100 మంది కార్యకర్తల కుటుంబాలు నూరిఫాతిమా సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సమూచిత స్థానం ఉంటుందని వెల్లడించారు. రానున్న ఎన్నికల్లో గెలిపియో దిశగా ప్రతి ఒక్కరూ పార్టీకి పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు.